మూడవకూర్పు 2000

ముద్రణ:
బాలప్రభా ప్రెస్, బాబీనగర్, గుణదల.

అంకితం

ఈ

ఆర్థిక వ్యవస్థలో

అవస్థపడుతూన్న

అందరికి

ఇందులో :

రంగనాథం	గుమాస్తా
గోపి	అతని తమ్ముడు
ముసలాయన	అతనితండ్రి
డాక్టర్	అతని స్నేహితుడు
శేఖర్	గోపి స్నేహితుడు
గుప్త	అద్దెకొంప యజమాని
శెట్టి	గుప్త గుమస్తా
శాస్త్రి	రంగనాథం బంధువు
పిచ్చిగాడు	
సబ్ ఇన్‌స్పెక్టర్	
కాన్‌స్టేబిల్	
దఫేదార్	
కాంపౌండర్	
పాలమనిషి	
సీత	రంగనాథం భార్య

వస్తారు.

కాలం: స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతే.

స్థలం: రంగనాథం ఇల్లు—కాదు—ఒక మోటర్ షెడ్.

రంగాలు : రెండుమాత్రమే.

నామాట

ఇది నా తృతీయ కావ్యప్రయత్నం. ఈ నాటకానికి తొలుత 'అద్దెకొంప" అని పేరు పెట్టాను. ఆ తరువాత నాటకంలో జరిగిన కొన్ని మార్పుల ననుసరించి యన్. జి. ఓ. అన్నాను. ఈ రెండు పేర్లు నాటకంలోని ముఖ్యోద్దేశాన్ని ప్రస్ఫుటం చేయడానికి చాలవని అభిప్రాయపడుతున్నా, గత్యంతరం లేకపోయింది. 'యన్. జి. ఓ.' అని పేరేగాని, మన మధ్యతరగతి కుటుంబాల-అందులో పట్నవాసుల-ఆగచాట్లు, మనస్తత్వం ప్రైవేట్ పేరిట పడుతూన్న ఆర్థిక సాంఘిక బాధలు చిత్రించటానికి ప్రయత్నించాను. ఏమాత్రం సఫలుణ్ణి కాగలిగానో ప్రజాబాహుళ్యమే నిర్ణయించాలి.

"అద్దెకొంప" పేర నీ నాటకం 10-12-48న చెన్నపురి మ్యూజియం హాలులో, యల్. ఐ. యం. కాలేజి విద్యార్థులచే ప్రదర్శింపబడ్డది. తరువాత యన్. జి. ఓ. పేరట వెంకటగిరి అమెచ్యూర్ ఆర్టిస్ట్సు అసోసియేషన్ వారిచే ఏలూరులో జరిగిన 15 వ ఆంధ్ర నాటకకళాపరిషత్సమావేశాలలో పోటీ నాటకంగా ప్రదర్శింపబడి ఉత్తమప్రదర్శనకు, ఉత్తమరచనకు ప్రథమ బహుమానాలు పొందింది. ఎంతో కృషిచేసి నాటకాన్ని జయప్రదంగా ప్రదర్శించిన నా సమాజానికి నేను కృతజ్ఞతాభివందనము లర్పించటం ఆత్మస్తుతి కాదనే భావిస్తాను.

ఈ నాటకాన్ని ప్రదర్శింప దలచుకొన్నవారికి ఒక్క సూచన. నాటకంలో అక్కడక్కడ వున్న పాటల ముక్కలను ఏమాత్రం వాద్యఘోషలు, సంగీతపు కసరత్తులు లేకుండా పాడుకోవాలి. నాటకంలో సంగీతంలేదన్న భయంతో ఎక్కడగాని పాటలు చొప్పించవద్దని ప్రార్థన.

ఆంధ్రప్రజానీకం ఈ నాటకాన్ని ఆదరిస్తుందని ఆశిస్తున్నా.

చెన్నపురి,
1—1—49.

మీ
ఆత్రేయ.

ఈ నాటకం

మద్రాసులో జరిగిన

15 వ ఆంధ్ర నాటక కళాపరిషత్సమావేశాలలో

వెంకటగిరి అమెచ్యూర్ ఆర్టిస్ట్సు అసోసియేషన్ వారిచే

ప్రదర్శింపబడినది.

నాటి
నటవర్గం

రంగనాథం	శ్రీ. కె. జగన్నాథ్ ప్రసాద్.
శాస్త్రి	విద్వాన్ శంకరశాస్త్రి
సాక్షి	శ్రీ ఆత్రేయ
ముసలాయన	,, డాక్టర్. ఎ. దామోదరం
డాక్టర్	,, సి. జయరాం నాయుడు
శేఖర్	,, బి. కబీర్ దాసు
శర్మ	,, వేంకటాచలం
గుప్త	,, గరుడాచలం.
ఎస్. ఐ.	,, ధర్మయ్య
కాన్ స్టేబిల్	,, రామకృష్ణ
పాలమనిషి	,, వెంకటసుబ్బయ్య
కాంపౌండరు	,, టి. జగన్మిత్ర
సీత	,, శ్రీమతి. బి. బాలామణి

అది ఒక క్వార్టర్సుగా మార్చబడి అద్దెకివ్వబడిన ఒక మోటర్ షెడ్. అందులోనే ఒక మధ్యతరగతికుటుంబమంతా కాపుర ముంటూంది. అంతా ఒక పెద్ద గదిలా గుంటుంది. అందులోనే ఎడమవైపు వంటకు కొంచెం మరుగ్గా ఒక అడ్డు గోడ వుంది. దాన్ని వంటిల్లంటారు. కుడివైపు ఒక పాత మంచం, దానిమీద చివికిపోయినపరుపు, మాసిన బట్టలకుప్ప వున్నవి. గోడకు కొట్టున్నాడు, దానికి రెండుమూడుచొక్కాలు, పాత గోడమీద ఏమీ లేకుండా గోడలో ఒక పెద్ద కిటికీ అలమైరా వున్నవి. అలమైరామీదే దేవునిపటం, దానిక్రింద స్టాంపుమీద ప్రమిద వెలుగుతూ వుంది. కిటికీలోనుంచి దూరంలోనున్న గుడిసెలు కనుపిస్తున్నాయి. పైన అటకలు, వాటిమీద పాతకాగితాలు, పుస్తకాలు, అవీ ఇవీ వున్నవి. దండెంమీద చీర ఆ రేసివుంది. ఇంటికి కుడివైపు ఒక ద్వారం, ఎడమవైపు ఒక ద్వారం. ఆ ఇల్లు బంగళా కాంపౌండులో వున్న ఒక ఔట్ హౌస్ లాగుంటుంది. కుడివైపు ద్వారం గుండా వెడితే ప్రక్కనవున్న పెద్ద బంగళాకుదగ్గర. ఎడమ వైపుద్వారం వీధిలోకి వెడుతుంది. ఇంట్లో రెండుమూడు పెయింటింగ్సు (డ్రాయింగు పేపరుమీద నల్లసిరాతో సిల్హొట్ లుగా గీయబడి, అట్టలమీద అతికించి తగిలించబడివున్నవి. వంటింటి గోడమీద బిచ్చగాడి బొమ్మ ఇంటికొచ్చిన అందరికీ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. తెర ఎత్తేసరికి ఇల్లంతా పొగ చుట్టుకుని వుంది. ఆ పొగలో ఆ యింటి యిల్లాలు కామాక్షు, దేవుని పటంముందు నిలబడివుంది. దూరంనుంచి రేడియోలో నేమో "వందేమాతరం" జాతీయగీతం వినిపిస్తూంది. గీతం

రెండు మూడు నాళ్ళ దేశంలోగా ఒక కుర్రాడు హుషారుగా ఆహ్లాదం
పొందుతుండగా వచ్చాడు. దారిలో వృక్షం గ్లాసు కాలికి తగిలింది;
ఆగాను. ఆ సంఘటన కా యిల్లాలు తిరిగినరాబింది.

ఇల్లాలు : అంత హడావు చేసుకుచ్చింది గోపీ! కాస్త చూచి
రారాదూ?

గోపి : అదికాదు వదినా! మద్రా సంతా చచ్చిచెడి తిరిగి
ఇల్లు చూచివచ్చాను.

ఇల్లాలు : ఇల్లే?

గోపి : ఆఁ...!

ఇల్లాలు : మన కే!

గోపి : ఆఁ...!

ఇల్లాలు : ఎక్కడ?

గోపి : ప్రక్కవీధిలోనే!

ఇల్లాలు : ఆఁ...! [పూజలోంచి రెండు అరటిపండ్లు తెచ్చింది.
మంచినీళ్ళియిచ్చింది] మంచిల్లేనా? బాగుందా?

గోపి : ఓ! పెద్దయిల్లు, ఎలెక్ట్రిక్ లైట్లు, కుళాయి, యింటి
ముందు కావలసినంత స్థలం, తోట, ఓహ్! పెద్దబంగళా
అనుకో!

ఇల్లాలు : నిజంగా?

గోపి : హండ్రెడ్ పర్సెంటు నిజం సాక్షి !

ఇల్లాలు : ఇంతకూ ఖాళీగా వుందా?

గోపి : ఖాళీగా లేకపోతే ఎందుకు చెప్తాను? కానీ. ఆ ఇంట్లో కాపురముండాలంటే కొన్ని షరతులకు కట్టుబడి వుండాలి.

ఇల్లాలు : షరతులే!

గోపి : ఆఁ! ఏ మనుకున్నావు మరి?

ఇల్లాలు : ఏమిటా షరతులు? చెప్పబాబూ విందాం; అనుకూలంగా వుంటే చూద్దాం. ఈ చాలీ చాలని కొంపలో ఎన్నాళ్ళని చస్తాం.

గోపి : ఏమిటంటే...

1. ఆ యిల్లు బ్రాహ్మణులకుమాత్రమే యివ్వబడుతుందట.
2. అద్దె ముప్ఫయిరూపాయలు. రసీదు పదిరూపాయలకు మాత్రమే; మిగతా యిరవై బ్లాకుడబ్బు.
3. ఆయింటికి ప్రత్యేకం కొళాయి లేదు. ఆ కాంపౌండు లోనేవున్న యజమానుల బంగళావెనుకనున్న కొళాయి వుపయోగించుకోవాలట. అదీ వుదయం ఒకగంట, సాయంత్రం ఒక గంటే నీళ్ళువుంటుంది.
4. బంగళాముందున్న తోటలో పిల్లలు తిరుగకూడదు. పూలు కోయకూడదు.
5. రాత్రిపదిగంటలమీద లైట్లు ఆర్పివేస్తారు. బంగళాగేటు వేసేస్తారు. ఇంటికొచ్చే వాళ్ళుఆలోపుగానే రావాలి.

6. బ్రహ్మచారు లెవ్వరూ వుండకూడదు.
7. సినిమాల్లో డ్రామాల్లో పనిచేసే వాళ్ళయితే అ[illegible].
8. అయిదు వందల రూపాయలు అడ్వాన్సు యివ్వాలి అందుకు రసీదు పత్రం ఏమీ వుండదు. విన్నావ వదినా! ఇవీ [illegible].

ఇల్లాలు : బాగున్నాయి! యీ [illegible]లకు మనుష్యులెవ్వరు వుండలేరు. దయ్యాలేమన్నా వుంటా యేమో!

గోపి : నిజం గ్రహించావు వదినా! ఆ యింట్లో దయ్యంవుంది.

ఇల్లాలు : ఏమిటీ గోపీ! నిజంగా దయ్యమే కొంపతీసి?

గోపి : అవు నొదినా! ఆయింట్లో ఒకపోర్షన్లో పెద్ద దయ్యముంది.

ఇల్లాలు : వద్దులే బాబూ! మన కా కొంపావద్దూ. దయ్యం చేతుల్లో చావ్వూ వద్దు. ఏఅర్ధరాత్రిలోనో గొంతుపిసికేస్తే ఏమికావాలి? మీ అన్నయ్యకూడా వుండరాయె ఇంట్లో; ఆయన కాఆఫీసే పెళ్ళాం బిడ్డలు!

గోపి : ఏం టొదినా అంత గాబరా పడతావు? దయ్యంకోసం భయపడి ఈ యింట్లో - [illegible] - ఈ మోటారు షెడ్డులో ఈ ముసుగు కాలవ కంపులో - ఈ దోమలతో చస్తామంటావా? దీనికన్నా దయ్యంచేతుల్లో చావడం మేలు కాదూ? అబ్బ! వుక్కబెట్టేస్తుంది. గాలి దేవుడీయింటోంకి రావాలంటేనే జంకుతాడుగా!

ఇల్లాలు : ఒ కటికూడా గాత్రే ను. వర్షంవస్తుందేమో ?

గోపి : వర్షం వస్తే, ఇకుంది మనచావు. అదికాదు వదినా! అసలీ యింట్లో కష్టం లేదనా నీ యభిప్రాయం ?

ఇల్లాలు : చాల్లే నీ అఘాయిత్యం ! ఇంతకాలంగా కాపుర మున్నాం నే నొక రోజూ చూడలేదే దయ్యాన్ని ?

గోపి : నేను ప్రతిరోజూ వస్తున్నా నొదినా! అన్నయ్యకూడా అప్పుడప్పుడు చూస్తుంటాడు.

ఇల్లాలు : ఆఁ...ఏమిటూ వేళాకోళం ? నాతో ఒక్కసారన్నా చెప్పలేదేం బాబా అన్నయ్య ?

గోపి : అన్నయ్యకు నెల కొకనారి కనిపిస్తుందట ఆ దయ్యం, ఆఫీసునుంచి జీతం పట్టుకురాగానే వాకిట్లో హాజరు. దాంతో అన్నయ్యకు గుండెలు జారిపోతాయి, పాపం. నాతో ఎన్నోసారు చెప్పాడు. నేను చూచానుకూడా !

ఇల్లాలు : అందుకే [illegible] బాబు ! ఈ యింటికొచ్చినప్పటి నుంచి అందరికీ ఒ[illegible] రోగాలు. పెద్దవాడి [illegible] ఏదో పట్టు కుందా ? ఆ పసికూ[illegible] వాయువు తగిలిందా ? నాకా నా నాటికి కాళ్ళుచేతులు చచ్చు బడిపోతున్నాయి! "వద్దు బాబూ ఈయిల్లు మార్చేద్దాం" అంటే వింటారా ? నా మీద ఎగిరిపడతారు. "బంగళాలొస్తాయే మన బ్రతుక్కి—" అని. పాపం ఆడాళ్ళని నాకుకూడా ఎన్నోసార్లు చెప్పారు—; ఇల్లు మార్చమని బంగళాల్లేకపోతేమానె; దయ్యాల్లేని కొంపయినా దొరకకూడదా భగవంతుడా !

గోపి: [illegible]! (ప్ర[illegible]తున్నారు)! పట్నంలో మన జాతివాళ్ళు కాపురముండే ప్రతి ఇద్దరిలోను ఒక దయ్యం కొంచెం; తెలుసా! అందులో ఎలాంటి దయ్యాలు! పట్టపగలు కనబడే దయ్యాలు! కార్లలో తిరిగే దయ్యాలు! లక్షలూ కోట్లు బ్యాంకుల్లో దాచిపెట్టుకు చచ్చేదయ్యాలు!! మాట్లాడే దయ్యాలు!

ఇల్లాలు : (ప్రతిమనిషికీ గాభరాపడుతుంది. పాపం చివరకు)

గోపీ! (అరచింది)

గోపి : (ఘొల్లు నవ్వులయ్యేటట్లు నవ్వుతున్నాడు. కొద్ది దూరములో కారు హారన్ శబ్దం. టకటక బూట్ల చప్పుడు)

గోపి : (నవ్వు ఆపి అటుతిరిగి) నమస్తే! డాక్టరుగారు.

డాక్టరు : (లోపలికివస్తూ) నమస్తే! (చేతిరుమాలుతో ముక్కు మూసుకొచ్చాడాయన)

గోపి : కూర్చోండి! (ఏదో వాడుక ప్రకారం మర్యాదకు అన్నాడే కాని ఎక్కడకూర్చోబెట్టాలన్న సమస్యఎదుర్కొంది. గాభరాగా అటూ ఇటూ చూచి, మంచంమీద వున్న గుడ్డలూ అవి తీసివేయబోతుంటే డాక్టరు చూచాడు)

డాక్టరు : అక్కరలేదులే అబ్బాయి!

గోపి : (అన్నదే చాలని వూరుకున్నాడు)

డాక్టరు : (ఆపాటి కాయింట్లో ఎక్కి జారిన కళ్ళను తుడుచుకుంటూ) అబ్బ! హెల్. టెర్రిబుల్ హెల్! ఇంకా [illegible] ఇంట్లో కాపురం ఎలా వుంటున్నారో తెలియటం లేదు.

గోపి : మాకు తెలిస్తేనా మీకు తెలియడానికి!

డాక్టరు : యింటిముందు మురుగు కాలువ మూయించ మని ఎన్నిసార్లు చెప్పాను? మరి ముక్కులు పగిలిపోతున్నాయి. నో, నో, ఏం లాభంలేదు.

గోపి : ఎందుకు లేదండీ డాక్టరుగారూ? మురుగు కాలువ మూయిస్తే మాకు రోగాలెట్లా వస్తాయి? రోగాలు రాకుంటే డాక్టర్లేంకావాలి?

డాక్టరు : (నవ్వి) అదీ నిజమే! నాన్నగారెక్కడ?

గోపి : బయట వరండాలో పడుకున్నారు;

డాక్టరు : వరండాలోనా?

గోపి : ఆఁ!

డాక్టరు : నో! నో! దిస్ వోంట్ డు! పెరాలిసిస్ పేషెంటును తీసుకెళ్ళి బయట వరండాలో - అదీ యీ వాతావరణంలో - పడేస్తారా; ఎవరన్నా? మీరు మాత్రం శ్రద్ధ తీసుకోకపోతే నేనెంత వైద్యంచేసి ఏంలాభం? ఛా ఛా? మోస్టు యిర్రెస్పాన్సిబుల్!

గోపి : కోప్పడకండి డాక్టరుగారూ!

డాక్టరు : ఏమిటీ కోప్పడకండి? మీరు చస్తే ఫరవాలేదు. అంతటితో పోతుందా? యిట్లా అశ్రద్ధవల్ల నలుగురూ నా చేతుల్లోపోతే నా ప్రాక్టీసేం కావాలి? మీరేమన్నా ఆలోచించారా?

గోపి : ఇలాంటి అర్దికొంప లున్నంతవరకు మీ ప్రాక్టీసు కేం భయం లేదు లెండి.

డాక్టరు : (నవ్వొచ్చినా కోపం నటిస్తున్నాడు)

గోపి : కుర్రాడిని – వయసుకు మించిన మాటలు మాట్లాడుతున్నందుకు కోప్పడకండేం?

డాక్టరు : సరేలే! మహాబుద్ధిమంతుడివి. అబ్బ! ఉక్కబెట్టేస్తూంది; వర్షం వస్తుందేమో! పేషంట్ నిలా తీసుకురా!

గోపి : ఇక్కడికాండి?

డాక్టరు : ఆఁ.

గోపి : పక్షవాతానికి పొగ మంచిదాండి?

డాక్టరు : షటప్!

గోపి : ఒక్కసారి (భుజా లెగ రేసి వెళ్ళాడు.)

డాక్టరు : ఆఁ మీ కెట్లాగుందమ్మా?

ఇల్లాలు : (యింతవరకూ యింట పని ఏదో చేసుకుంటూన్న యిల్లాలు ఆపనివదలివచ్చి) దిన దినానికీ మరీ కాళ్ళు చేతులు చచ్చుపడి పోతున్నాయండీ!

డాక్టరు : ఆ మందు తీసుకొంటూన్నారా?

ఇల్లాలు : టానిక్కాండి?

డాక్టరు : ఆఁ.

ఇల్లాలు : ....

డాక్టరు : తీసుకోవటం లేదా?

ఇల్లాలు : వారొచ్చేటప్పటికి ప్రతిరోజూ రాత్రి తొమ్మిదీ పదీ అవుతుంది. ఆవేళకు కొట్లన్నీ కట్టేస్తున్నారట.

డాక్టరు : ఊఁ! మందు రాసిస్తే తీసుకోకపోతే ఎలా తగ్గుతుందమ్మా! మీరా టానిక్ పుచ్చుకొని మంచి ఆహారం, పళ్ళు పాలు తీసుకొంటేగానీ మీకా బలహీనత తగ్గదు. సరేనా! కేవలం రక్తంలేదంటే! ఊఁ. పిల్లలేలాగున్నారు!

ఇల్లాలు : పెద్దవాడి కా దగ్గు మళ్ళా అధికమైందండి.

డాక్టరు : ఊఁ.

ఇల్లాలు : చిన్నవాడికి రెండురోలుగా జ్వరం వస్తూంది,

డాక్టరు : రెండు రోజులనుంచా ?

ఇల్లాలు : అవునండి. ఏదో పోతుందిలే అని నాకు తెలిసిన నాలుగుమందులూ వాడాను. సందె జ్వరమేమోనని దిష్టికూడా తీసివేశాను.

డాక్టరు : ఊఁ— మంచిపనిచేశావు. జ్వరంరోజల్లావుంటుందా ?

ఇల్లాలు : లేదండి. రోజూ సాయంత్రం కాగానే వస్తుంది; చలీ జ్వరం !

డాక్టరు : పిల్లా డెక్కడ ?

ఇల్లాలు : ఈ యింటోవుండడానికి చోటులేకుంటే ఆపక్కింటి వాళ్ళ కాళ్లా వేళ్ళా పడి, ఆవరండాలో మంచంవేసి పడుకో బెట్టా నిద్దర్కి ! ఏంచేయను చెప్పండి ? జా నెడుకొంప !

డాక్టరు : బాగుంది. సరాసరిగా చెప్తాను. మీకు ఇంటి
చుట్టూ మురుక్కాలువలుంటే మలేరియా రాకేం చేస్తుంది?
(చేతిమీద కట్టిన యింకో చేత్తో కొట్టుకొని) హారిబుల్.
దోమలు కావు రాక్షసులు : పనుగులు; మీకు దోమతెరలు
తప్పక వాడాలి. లేకుంటే మీలో ఎవరికీ మలేరియా తప్పదు.
(గోడలో పుస్తు కిటికీ అవతల ఒక 60 ఏళ్ళ ముసలాయన్ను
పట్టుకొని గోపి కనుపిస్తాడు.)

గోపి : (అవతలనుండి) నాన్నా! నాన్నా! డాక్టరుగారు...
డాక్టరుగారు. డాక్టరుగారొచ్చారు(అనిగట్టిగా అరచి చెప్తూ)
ఇంట్లో ఉన్నారు. మిమ్మల్ని చూట్టానికి వచ్చారు
(మెల్లగా నడుపుకొస్తున్నాడు.)

డాక్టరు : ఇదిగో నమ్మా! నేనెన్ని మందులిచ్చి ఏమిలాభం
లేదు. మీరు కాస్త శ్రద్ధతీసుకోవాలి. మీ ఆరోగ్యాలను
గురించి. మంచి ఆహారం పుచ్చుకోవాలి. దోమతెరలు
వాడాలి. అన్నిటికంటె ముందు ఈ యింటిముందు మురు
క్కాలువ మాయించాలి. (ఈమాట అంటూండగా గోపి
మెల్లగా ముసలాయన్ను లోపలికి నడిపించుకొచ్చాడు.
ఇల్లాలు మంచం వాల్చింది. ముసలాయన్ను ఆమంచంపైవదలి)

గోపి : డాక్టరుగారూ! దయచేసి ఆమాట కాస్త ఈ మోటార్
షెడ్ను అద్దెకిచ్చి 80 రూపాయలు కాజేస్తున్నాడే అ
మహారాజుకు చెప్పండి; మీకు పుణ్యం వుంటుంది.

డాక్టరు : ఛీష్! రోజు మీకు పుణ్యముంటుంది, ఆ మురుక్కా-
లవను మీరే మాయించండి అంటావేమోయ్ ?

గోపి : మరేం చేయమంటారండీ? ఈ మోటార్ షెడ్‌ను ఇల్లుగామార్చి నెలపుట్టగానే అడ్వాన్సుగా ముప్పైరూపాయలు కాజేస్తున్న అతనొక లక్షాధికారి. యాభై లక్షల గట్టి సొమ్ము యినప్పెట్టెలో మూలుగుతుంది; పలకరించే దిక్కు-లేక. ఆయన యింల్లెంత పెద్దదో తెలుసా? లంకంత కొంప! అందులో ఎందరున్నారు? అయిదుగురు! అయిదు గురికీ యాభైగదులు! కూర్చోటాని కొకగది. నుంచోటాని కొకగది. పడుకోటాని కొకగది, రీడింగురూం, డ్రాయింగ్ రూం, డైనింగ్ రూం, బేదింగ్‌రూం, స్లీపింగ్ రూం, వంకాయ రూం. బెంకాయ రూం, ఆయన కేంపట్టిందండీ యీ మురుక్కాలవ మూయించాలని! ఆయనక్కావల సిందల్లా నెల తిరగ్గానే అద్దె. కాపురమున్నవాళ్ళు పూపిరి తిరక్క చస్తేనేం? రోగాలతో కుళ్ళిపోతే ఏం?

ఇల్లాలు : గోపీ! ఎందుకు బాబూ అలా కేక లేస్తావ్?

గోపి : కేక లేంటి వదినా కడుపుమంటయితే?

డాక్టరు : ఈనాలుగుమాటలు ఆయన్నే అడగలేకపోయావ్?

గోపి : ఆయన్నేంటి...ఆయన...బాబుల్ని అడుగుతా....? సమయంకోసంచూస్తున్నాగాని.

డాక్టరు : భేష్! (ముసలాయనతో) ఏదీ...మెల్లగా లేచి నిలబడండి చూద్దాం. (మెల్లగా లేచాడు. కాని నిలబడలేదు పడిపోయేటట్టుంటే డాక్టరు పట్టుకొని కూర్చోబెట్టాడు.)

డాక్టరు : ఏం ఫర్వాలేదు. తగ్గిపోతుంది.

ముస : దా... దానికి ఆ మూడుముళ్లూ పడుతుందంటరా ?

డాక్టరు : దేనికి ?

గోపి : ఆయనగోల ఆయన్ది. దానికి పెళ్ళి కాకుంటే ప్రపంచ మంతా మునిగిపోయిందనుకుంటాడు.

డాక్టరు : ఎవరికి ?

గోపి : ఎవరికో అయితే మా కెందుకు. నా అక్కయ్యకు పెళ్ళీడు మించిపోతూందట. అదీ ఆయనేమన్నా. నిన్నటి నుంచి ఈక్రొత్త జబ్బొకటికూడా పట్టుకుంది.

డాక్టరు : ఎక్కడ ఆ అమ్మాయి. ఎప్పుడూ అగుపించలేదే ?

గోపి : మా మేనమామగారి యింట్లోవుందిలెండి. ఈ కొంపలో – కాదు – ఈ మోటర్ షెడ్డులో ఎందరని వుంటాం, యిప్పటికే ఇరుకుగా వుంటే.

ముస : (గోపీని దగ్గరకు రమ్మని సైగ జేస్తాడు.)

గోపి : (దగ్గరకు వెళ్ళి) ఏం ? (విసుగ్గా అరిచాడు.)

ముస : ఎందుకురా అట్లా కసురుతావ్ ? నాకోసం మీరేమీ బాధపడనక్కర్లా ! నా కీమందులు, మాకులు అక్కర్లా ! నేనింక బ్రతికుండి ఏం చెయ్యాలి ? దాని మెడలో ఆ మూడు ముళ్లూ పడితే –

గోపి : పడకుంటే... ?

ముస : (మూడారా అప్పట్లు డాక్టరు కేసి చూచాడు)

డాక్టరు : నువ్వూర్కో అబ్బాయి! రోగులతో అంత గట్టిగా అరుస్తావేం? తాతగారూ! ఏం ఫర్వాలేదు. రంగనాథం కావలసిన ప్రయత్నమంతా చేస్తూనే వున్నాడు. తొందర్లో జరిగిపోతుంది లెండి..మీరేమీ మనస్సుకు కలత పెట్టు కోకండి; జబ్బు యింకా అధికమౌతుంది.

ముస : అయితే అవుతుంది. నేనెప్పటికైనా రాలిపోవాల్సిన వాడినేగా!

గోపి : ఇప్పుడేపోతే ఎవరికీ ఏ బాధవుండదు.

ఇల్లాలు : ఏమిటి నాయనా పెద్దాయ న్నలా అనొచ్చా?

డాక్టరు : ముసలవాళ్లను చూస్తే కుర్రాళ్ల కలా అనిపిస్తుం దమ్మా!

గోపి : ఏం చేయమంటారండీ? ఏ లక్షాధికార్లకో రావల్సిన సమస్యలూ, జబ్బులూ మాకే రావాలీ!

ఇల్లాలు : ఏంచేస్తాం బాబూ! విధి.

గోపి : విధి? విధట. పచ్చడిమెతుకులు తిని ఆ కుర్చీలకంటుకు పోయి గుమాస్తాచాకిరిచేస్తే వచ్చిందీరోగం. రవంత మంచి తిండికే నోచుకుంటే ఎందుకొస్తాయి యిన్నిరోగాలు?

ఇల్లాలు : దాని కాయన్నంటే ఏం లాభంబాబూ!

గోపి : ఎవర్ని ఏమీఅనడంలా? మన బ్రతుకులికి వడుస్తున్నా. (అంటూ ముసలాయన ప్రక్కన కూలబడ్డాడు)

డాక్టరు : (నిట్టూర్పు వదిలాడు)

ముస : (గోపివీపుమీద మెల్లగా నిమురుతూ) అవున్నాయనా! ఏడుస్తున్నారు. నేను చేసిన పాపానికి మీ రందరూ ఏడు స్తున్నారు. అవును డాక్టరుగారూ! ఏమేమో చెప్పాలని వుంది. చెప్తాను వింటారా? వినండి. మీరన్నా వినండి.

డాక్టరు : అబ్బ, మీ రేమీ చెప్పనక్కర్లేదు. వూరుకోండి.

ముస: అది కాదు. వాణ్ణిచూడండి. ఈవయస్సులో వాడికి బ్రతుకు మీద ఇంత అసహ్యం కలిగిందంటే ఎవరు కారణం? నేనే! ఆ అమ్మాయిని చూడండి. ఈ వయస్సులో అలా పాలి పోయిందంటే ఎవరు కారణం? నేనే! అవును నేనే!

డాక్టరు : మీరేం కాదు. బాధ పడకండి. వూరుకోండి.

ముస : ఉన్నా లేకున్నా, తిన్నా పస్తున్నా, వాణ్ణి, పెద్దవాణ్ణి చదివించేటప్పటికే నా శక్తంతా నశించిపోయింది. పెళ్లాం మెడలో వున్న చివరినగదాకా అమ్మి చదివించాను. ఆవచ్చే ఏభయిరూపాయలతో అంతకన్నా ఏంచేయను? నాకర్మ కాలి అంతచదివినా వాడు మళ్లా నాలాగే గుమాస్తా కావల్సి వచ్చింది. చచ్చీ చెడీ యాభయిరూపాయలు తెచ్చుకొనే గతే పట్టింది. ఆ పెద్దపిల్ల పెళ్లికోసం నా పెన్షన్ కూడా అమ్ముకున్నాను అందుకూ నేనే కారణం: నేనే!

గోపి : నాన్న...వూరుకో నాన్నా!

ముస : మీ అన్నయ్య ఎందుకు గుమాస్తా అయ్యాడో తెలుసా! వాడికి బతుకంటే ఏమిటో తెలియని వయస్సు

లోనే పెళ్ళి చేశాను. నేను మూలబడ్డాను. సంసారం వాడి నెత్తిన వేశాను. అందుకే గుమస్తా అయ్యాడు.

డాక్టరు : అయితే అయ్యాడు. యిప్పుడేం మునిగిపోయింది? ఊరుకోండి.

ముస : వీడి చదువు చిన్న పిల్లపెళ్ళి [భోరున ఏడుస్తున్నాడు]

డాక్టరు : తాతగారూ ఊరుకోండి!

గోపి : (గాస్త తలక్రిందులయ్యాడు) రామరామ! నరకంరా బాబూ నరకం! (వెళ్లాడు)

ముస : (గోపి వెళ్ళడంచూచి) వాడినేమి అనకండి. వాడేం చేశాడు? అసలే వాడు కుంగిపోతున్నాడు.

డాక్టరు : ఇదిగో తాతగారూ! నామాట వింటారా! లేదా! చీటికిమాటికీ మనస్సు కలతపెట్టుకుంటూంటే లాభంలేదు. మీరిలాగే వుంటే నే నొక్క పూటకూడ వైద్యంచేయ దలచుకోలే. అంతే. (ఈమాటంటూండగా రంగనాథం వచ్చాడు. చేతిలో ఆఫీస్ ఫైల్స్ కట్ట కట్టి వుంది)

రంగ : నమస్కారం డాక్టరుగారూ!

డాక్టరు : నమస్కారం (తిరిగిచూచి) ఓ! నువ్వటోయ్! నీకెన్ని సార్లు చెప్పాను; యీ మర్యాదలూ, గార్లూ, మానుకోమని?

రంగ : ఎంత క్లాసుమేట్లయినా నువ్వొక లీడింగ్ డాక్టరువి. నేను గుమాస్తానేగా?

డాక్టరు : గుమస్తా ఏమిటి ? నూట్యాబక ఆఫీసరువి. ఆఫీసర్ కన్నా యింకా పెద్దపేరు. నాన్‌గజెటెడ్ ఆఫీసరువి.

రంగ : ఆఁ. ఆఫీసర్‌నే! ఇదిగో మా ఆఫీసరుతనం (ఫైల్స్ చూపించి) హోంవర్కు—రా బ్రదర్. నూర్కు కుర్రాళ్ల కన్నా అన్యాయం. పగల్లాచచ్చిందిగాక, యింటికొచ్చినా యిదేకంపు. ఎందుకంటే మా బ్రతుకులు; శత్రువులు కన్నా వద్దు.

డాక్టరు : ఈరోజులలో తన బ్రతుకుతో విసుగుపడని మానవుణ్ని చూపించు చూద్దాం.

రంగ : నిజమే ! బ్రతుకుకంటే, కలిగినవారికీ లేనివారికీ అంత ఎకువూ. బాధ అయిపోయింది ! ఎంతసేపయిందేంటి నువ్వొచ్చి,

డాక్టరు : గంట

రంగ : అలాగా ! ఏమే ? డాక్టరుగారికి కాఫీ ఏమన్నా యిచ్చావా ?

ఇల్లాలు : (ఏం చెప్పాలో తెలియక బ్రింకుతుంది.)

డాక్టరు : అక్కర్లేదు లేవోయ్ !

రంగ : వారలాగే అంటూంటారు. ఇవ్వవే ! ఇవ్వు !

డాక్టరు : ఎందుకోయ్ ఈ వేళప్పుడు కాఫీ! అక్కర్లేదమ్మా వూరోకుండి.

రంగ : సరేగాని—ఏమిటి ఏదో పెద్దగా అనుకున్నావు ?

డాక్టరు : ఎప్పుడు ?

రంగ : నేను వచ్చేటప్పటికి.

డాక్టరు : అసలు నీతో చాలాచాలా మాట్లాడాలి రంగా ! వుండు, వస్తా, (ముసలాయనతో) తాతగారూ ! లేవండి. వెళ్ళిపడుకుందురు.

ముస : రంగడు వచ్చాడా ?

డాక్టరు : ఆఁ

సీత : (మంచినీరు యిస్తుంది రంగనాథం త్రాగుతాడు)

ముస : దానివిషయం-సూళ్లూరుపేటలో ఏదోసంబంధం-ఒరే.

డాక్టరు : నే నంతా మాట్లాడుతాగా మీరెళ్లి పడుకోండి.

రంగ : (నాన్నతో) అలాగే నాన్నా ! తొందరలో ఏర్పాటు చేసేద్దాం. రామశాస్త్రిగారు చెల్లెమ్మను చూడ్డాని కెళ్ళారు. ఇప్పుడే వస్తారు. అన్నీ మాట్లాడుదాం.

ముస : రామశాస్త్రిగారబ్బాయట్రా ! ఏమన్నా చదువు తున్నాడా?

రంగ : ఆఁ-బి. ఏ. చదువుతున్నాడు.

ముస : మంచి సంబంధంరా ! కానివ్వండిరా ! దాని కా మూడుముళ్లు పడిందనిపిస్తే—

డాక్టరు : అలాగేలెండి. మీరెళ్ళి పడుకోండి (రంగనితో) నువ్వుండు నే పడుకోబెట్టొస్తా.

రంగ : నీ కెందుకులే ఆకష్టం.

డాక్టరు : షటప్. మతిలేకపోతే సరి (ముసలాయన్ని పట్టుకొని వెళ్లాడు)

రంగ : ఏమే కాఫీ పెట్టావా? (ఇల్లాలి ముఖంచూచి) పాలు లే వేంటి ?

ఇల్లాలు : అసలే లేదు.

రంగ : కాఫీపొడా ? పోనీలే ! పూర్కో. నేనేదో దర్జాగా అనేశాను.

ఇల్లాలు : ఈ దర్జాలకేం తక్కువ మనకు !

రంగ : సరేగాని...గోపీ ఎక్కడ ?

ఇల్లాలు : ఇప్పుడే ఎక్కడికో వెళ్లాడు.

రంగ , ఈరోజు కాలేజీకి వెళ్ళలేదుకదూ ?

ఇల్లాలు : మీరా రేమోడబ్బుపంపిస్తామన్నారట. కాచుకున్నాడు.

రంగ : ఊ. డబ్బు...డబ్బు...

డాక్టరు : (వచ్చి) పిల్ల లేడుస్తున్నారు; వెళ్లిచూడమ్మా!

ఇల్లాలు: చిన్నవాడిని చూస్తారాండీ ?

డాక్టరు : నేను అక్కడికి వస్తాలే అమ్మా. వాణ్ని ఈపొగలోకి తీసుకురాకండి.

రంగ : చిన్నవాడి కేమిటి ?

ఇల్లాలు : రెండురోజులుగా జ్వరం వస్తూందని చెప్పానే, ఏమని అడుగుతా రేంటండీ ? చూచారా ! ఆఫీసుకెళ్తే ఇంటి విషయం పూర్తిగా మరచిపోతారు.

రంగ : ఓ...అదా! యింకా తగ్గలేదూ ?

డాక్టరు : ఎలా తగ్గుతుందిరా ? వ్రూకే డబాయిస్తున్నావ్ ! నువ్వెళ్ళమ్మా !

ఇల్లాలు : (వెళ్ళింది)

డాక్టరు: ఇదిగో రంగా, నీతో కొన్ని విషయాలు మాట్లాడ దలచు కున్నాను. నువ్వు, చదువూసంధ్యాలేనిబ్రూట్‌లా ప్రవర్తిస్తే లాభంలేదు.

రంగ : ఏమిట్రా నామీద దండయాత్ర మొదలెట్టావ్ ?

డాక్టరు : దండయాత్రే ! ఆవిడ ఆరోగ్యమేమన్నా ఆలోచిస్తు న్నావా నువ్వు ? రోజు రోజుకీ ఆవిడలో ఆలా నెత్తురు చచ్చిపోతుంటే బ్రూట్‌లానువ్వు...

రంగ : నన్నేం చెయ్యమన్నావ్ ?

డాక్టరు : వారంరోజులైంది టానిక్కు రాసిచ్చి. ఇంతవరకు నువ్వా విషయం ఏమన్నా పట్టించుకున్నావ్ ? కనీసం మంచి ఆహారమన్నా యిప్పించావా ఆవిడకి ? పాలు... పండ్లూ...

రంగ : ఆగరా బ్రదర్ ?

డాక్టరు : ఏమిటి ఆగరా? ఈడంజన్‌లో పడేసిపెడితే ఇరవై నాలుగుగంటలూ, ఆ పిల్లలూ – ఆవిడ – ఏంకావాలసి ? ఆ ముందు మురుక్కాలవ నీముక్కులు కెప్పుడన్నా తగులు తుందా ?

రంగ : అగరా తమ్ముడా, ఆగు ! ఇంతకన్నా మురుకొంపలు చూచాను. ఇలారా (కిటికీలోనుంచి బయటకు చూపుతూ) అదేమిటో చూచావా? గుడిసెలు! అందులో మనలాంటి మనుష్యులే కాపురముంటున్నారు (రాభాయ్! అక్కడి కెళ్లావంటే వాళ్ల ఇంటిచుట్టూరా, కాదు, ఇల్లూ - ఒళ్లూ అంతా మురుకొంపలవే ? తెలుసా. ఏంచేస్తాం బ్రదర్ ! ఇలా నూటికి తొంభయిమంది బ్రతుకుతున్నారు. ఏమంటావ్ ?

డాక్టరు : ఏడ్చినట్లుంది! రాజకీయాలు ఏకరువు పెడుతున్నావే? వాళ్లనుచూచి తృప్తిపడతావా ?

రంగ : లేదురా బాబూ, లేదు. తృప్తిపడితే ఎంతో బాగుండేది. అదీ లేదు. ఇలా రా! (వాకిలివైపుకు తీసుకెళ్ళి ఎదుటకు చూపుతూ) ఆ కోటీశ్వరుడి బంగ్లాచూచి అసూయపడతాను. ఈపూరిపాకను చూచి గర్వపడతాను. ఆ కోటీశ్వరుడి స్థాయిలో బ్రతకాలని ఉబలాటపడతాను. ఈ పూరి గుడిసెలో వాడు నాలా బ్రతికి తేరుకోలేను. ఆ బంగ్లా - ఈ పూరిపాక వీటిమధ్య అడకత్తెరలో పోకలా నలిగిపోతూన్న బ్రతుకురా బాబూ! మనది.

డాక్టరు : బాగానేవుంది వుపన్యాసం. అయితే ఆవిడా ఆపిల్లలూ ఇలా అనారోగ్యంగా...

రంగ : మరి మీా రెందుకుండడం ? మే మారోగ్యంగా వుంటే మీాబతుకేం కావాలి ?

డాక్టరు : ఫర్వాలా ! అన్నదమ్ములిద్దరూ ఒకటే ప్రశ్న అడిగారు. మాకోసం మీరీ అనారోగ్యం తెచ్చుకుంటున్నారన్న మాట.

రంగ : మీకోసం కాదు. వీలులేక. గతిలేక. నా సంపాదనెంతో తెలుసా ?

డాక్టరు : ఊఁ...షుమారు యెనభయి !

రంగ : ప్రభుత్వం నేటి పరిస్థితుల నాలోచించి, కనికరించి యిచ్చే డియర్‌నెస్ అలవెన్సుతోకూడా ! అందులో ఈ ఇంటికి – దీన్ని నువ్వు ఇల్లని ఒప్పుకుంటావో లేదో నీ ఆరోగ్యశాస్త్రప్రకారం...

డాక్టరు : పశువులపాకనికూడా ఒప్పుకోను !

రంగ : సరే ! నువ్వొప్పుకుంటే ఏం ! కార్పొరేషన్ ఒప్పుకున్నది. ఇల్లుగలాయన ఒప్పుకున్నాడు. ఉన్న మేమూ ఇల్లనే చెప్పుకుంటున్నాం! అది అలావదిలే! యీఇంటికి౩౦ రూపాయలు అద్దె. మిగతా ఎంతవుందిరా బ్రదర్ ?

డాక్టరు : ఊఁ...!

రంగ : ఊఁ అంటావేం? ఆరోగ్యశాస్త్రానికీ అర్థశాస్త్రానికీ పనిలేదేం? ఊరికే నీ సి ఆరోగ్యసూత్రాలు ఏకరువుపెడితే సరిపోయిందా ? రూపాయలూ, అణాలూ, పైసలాని బ్రదర్; బ్రతుకంటే వేరింకేంకాదు !

డాక్టరు : అయిందా నీ సిద్ధాంతాల వర్షం ?

రంగ : సిద్ధాంతాలుకావు, అనుభవాలు !

డాక్టరు : ఇక నేను మాట్లాడవచ్చా ?

రంగ : స్వాతంత్ర్యభారతదేశంలో వాక్స్వాతంత్ర్యం సంపూర్ణంగా వుంది.

డాక్టరు : ఆర్డినెన్సులుకూడా వున్నాయ్ !
రంగ : అవినేను ప్రయోగించనని హామీ యిస్తున్నాగా !
డాక్టరు : రక్షించావ్! సరే, నే నొక్కటే ప్రశ్న అడుగుతాను.
రంగ : నేనూ ఒకటే జవాబు చెప్తాలే !

డాక్టరు : ఈపరిస్థితుల్లో నువ్విందరి పిల్లల్ని కనడం దేనికిరా ? నేనేం వేళాకోళంగా చెప్పడంలా! పోషించే తాహతు లేనప్పుడు పిల్లల్ని కనడం మానెయ్యాలి !
రంగ : అదినాచేతుల్లో వుందా ?

డాక్టరు : పిల్లల్ని కని ఈలా గాలికి పారేయడం మాత్రం నీచేతుల్లో వుందా? మతిలేకపోతే . సరి. వాళ్ళ నేమాత్రం ఆరోగ్యంగా పెంచగలవు. అసలు తల్లి – తండ్రీ–మీరారోగ్యంగా వుంటేనా? వాళ్ళకేం చదువులు చెప్పించగలవ్? వాళ్ళకేం జీవనోపాధి చూపించగలవు? రేపు వాళ్ళు నీ పాపానికి వునూకుమంటూ ఈ వెధవ బ్రతుకు ఎందుకురా అని ఏనుయ్యో గొయ్యో చూచుకోటానికా? అసలు వాళ్ళు దేశానికేవిధంగా వుపయోగపడగలరోయ్!
రంగ : అదిగో ! ఆ విషయం నన్నడుగుతావేం ?

డాక్టరు : ఏం ?

రంగ : దేశం ? దేశాన్ని నడిపించేవాళ్ళ నడగవోయ్ దేశాన్ని పరిపాలించేవాళ్లనడుగు. దేశాన్ని వుద్ధరించాలని కంకణం కట్టుకున్నాగే వాళ్లనడుగు. దేశంకోసం కాదు నేను పిల్లల్ని కనడం - దేశాని కుపయోగపడితే నాకేం - పడకుంటే నాకేం! దేశమట దేశం ! ఎక్కడుందోయ్ దేశం ? పార్టీల్లోవుంది. పదవుల్లోవుంది. ఓట్లకు సరుగొత్తేటప్పు డుంది. వుపన్యాసాలలోవుంది.

గోపి : "తిండిగలిగితే కండకలదోయ్
కండకలవాడేను మనిషోయ్
దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్!"

. . .

(పాడుకుంటూ వచ్చాడు. చేతిలో యిల్లస్ట్రేటెడ్ వీక్లీ ఉంది.)

డాక్టరు : ఏం ? సంగీతం ఎక్కువవుతూందే ?

రంగ : చదువూసంధ్యాపోతుందిగనుక !

గోపి : ఆసంగీత మన్నా సరిగ్గా అబ్బితే బాగుండేది. ఏ సినిమాలో "ప్లేబాకు" లన్నాపాడి నాలుగురాళ్లు తెచ్చుకోవచ్చు.

రంగ : ఎందుకనాయనా అంతయాష్ట? ఏమిటి నువ్విప్పుడు బండలు మోస్తున్నది ?

గోపి : అదెలా చేస్తాం ? మన గౌరవానికి లోపం !

రంగ : పడ్చావుతే.

(ఇల్లాలు కంగారుగా పరుగెత్తు కొచ్చింది.)

ఇల్లాలు : డాక్టరుగారూ ! డాక్టరుగారూ !

డాక్టరు : ఏమమ్మా ఏం ?

రంగ : ఏమిటే ?

గోపి : వదినా – ఏంటది ?

ఇల్లాలు : పిల్లాడు–పిల్లాడు.

రంగ : ఏం – ఏమిటే ?

ఇల్లాలు : దగ్గుపొర విపరీతంగా వచ్చింది. పిల్లాడు వూపిరి తిరక్క అల్లాడిపోతున్నాడు. ఆయాసం అధికమైంది. కళ్లు తేలవేశాడు ఆ ప్రక్కయింట్లో..............

డాక్టరు : ఆఁ – పదమ్మా – పద. (అంకరూ వెళ్ళారు)

(ఒక్కక్షణం తరువాత)

రంగ : (తిన్నగావచ్చి మంచంమీద కూలబడి ముఖంచేతులో కప్పుకొన్నాడు)

డాక్టరు : (చేతులు తుడుచుకుంటూ వచ్చి కాసేపు అతని వైపు చూచి) ఏమిట్రా అది. నువ్వే ఇలాఅయితే ఆడ వాళ్ళు మరీ దిగులుపడిపోతారు. కాస్తధైర్యంగా వుండు.

రంగ : చస్తారన్న చింత నాకెప్పుడూ లేదురా.

డాక్టరు : ఛీ ! ఏమిటది ?

రంగ : అవును ! చస్తే వాళ్లే సుఖపడతారు !

డాక్టరు : చాల్లే.

రంగ : లేదురా బ్రదర్. నువ్వన్నట్టు వాళ్ళ నారోగ్యంగా నైనా పెంచటానికి నోచుకోని దరిద్రులకు బిడ్డలెందుకు ?

డాక్టరు : అందుకని వాళ్ళని చంపుతావా ?

రంగ : కాదు. బ్రతికించాలనే, ఏంచేయను ? ఇప్పటికేచుట్టూ అప్పులు పాపాల్లా పేరుకున్నాయి. బ్రదర్ ! నీకు తెలీదు రెండు నెలలద్దె యివ్వాలి. పాలమనిషి కివ్వాలి. వాడికి కాలేజీ జీతం కట్టాలి. ఎంతని చావమంటావ్ ? ఇంకా సంపాయించే అవకాశముంటే ఇరవైనాలుగు గంటలూ చాకిరీచేస్తా, చస్తా కావాలంటే ! వాళ్లు – ఆ పిల్లలు – బ్రతికితే చాలు.

డాక్టరు : సరేలే ! పిచ్చిపిచ్చిగా ఆ యిల్లాలిముందు వాగకు. మందుపంపుతా. ఏం ఫరవా లేదులే – సరేనా ?

రంగ : ఊఁ !

డాక్టరు : (వెళ్ళాడు)

(గోపివచ్చాడు. రంగనాథం పొంగివస్తూన్న దుఃఖంతో అతన్ని చూచాడు.)

గోపి : ఏం ఫర్వాలేదులే. అన్నయ్యా – నెమ్మదిగావుంది.

రంగ : (కొస్త దుఃఖంమింగుకొని) కాలేజీ కెళ్లలేదుటరా!

గోపి : లేదన్నయ్యా!

రంగ : జీతం కట్టాలిగా ?

గోపి : అవును.

రంగ : (ఒక్క క్షణం ఆలోచించి) మీ వదిన్ను అడిగి దాని పెట్టె తాళం చెవి పట్రా.

గోపి : ఎందుకన్నయ్యా ?

రంగ : దాని బంగారం గొలుసు ఒకటి మిగిలిందేమో...దాన్ని క్కడన్నా తాకట్టుపెట్టి తెస్తా...ఇంకేం చేద్దాం ?

గోపి : అక్కర్లేదన్నయ్యా !

రంగ : ఫర్వాలేదు – పో !

గోపి : ఆ గొలుససల్లేదన్నయ్యా.

రంగ : ఏమైంది ?

గోపి : ....

రంగ : ఏమైందిరా ?

గోపి : వదినెక్కడో తెలిసినవాళ్ళదగ్గర తాకట్టు పెట్టేసింది.

రంగ : ఎందుకు ?

గోపి : పోయిన్నెలంతా గడిపింది కదన్నయ్యా !

రంగ : ఊఁ అదీ తీరిపోయిందీ ?– (నిట్టూర్చి కూలబడ్డాడు.)
(కాంపౌడరు ఒక మందుసీసా, కవరు తెచ్చియిచ్చాడు.)

శాం : డాక్టర్ గారు ఇవ్వమన్నారండి,

గోపి : ఏం టున్నయ్యా !

రంగ : డాక్టరుగారు డబ్బుకూడా పంపారు. తాటిచెట్టు ఎక్కే-
వాణ్ని ఎంతదూరం అని ఎగదోయగలరు! ఇప్పటికి ఆయన
చేస్తోన్న యీ సహాయం చాలదూ! ఇంకా ఋణం
కూడానా! తీసుకెళ్ళి ఇచ్చేగోపీ !

(రంగనాథం కవరు గోపికి ఇచ్చాడు)

[బయటనుండి "రంగనాథం" అని కేక]

రంగ : (బిగ్గరగా) ఎవరు ?

(బయట)...నేను రామశాస్త్రిని.

రంగ : (వాకిలిదాకా వెళ్ళి) ఓ! మీరా! దయచేయండి దయ
చేయండి.

(శాస్త్రిలోపలికి వచ్చాడు.)

రం : కూర్చోండి ఎప్పుడు రావడం ?

శాస్త్రి : ఈ బండికే వచ్చా.

రంగ : ఊం ఏమే - శాస్త్రిగారువచ్చారు. ఊళ్లో అందరూ
కులాసా ?

శాస్త్రి : ఆ...అందరూ కులాసాగానే ఉన్నారు. మీ మేన
మామ మిమ్మల్ని చాలా విచారించారు. చాలా యోగ్యు
డండి, పాపం! ఎంత మర్యాద ? ఎంత అప్యాయత! ఇదిగో
మీ మేనమామగారు ఇచ్చిన వుత్తరం...

రంగ : ఊఁ కానీండి ! కాళ్లుకడుక్కోండి, ఏమే ! నీళ్లుపట్రా!

శాస్త్రి : అయింది. భోంచేసివచ్చాను. అక్కర్లేదమ్మా

రంగ : ఎక్కడభోంచేశారు ?

శాస్త్రి : ఇంటికెళ్ళి, స్నానం సంధ్య చేసుకొని భోంచేసి వస్తున్నా.

రంగ : అలాగా ! ఊ! ఏమిటి విశేషాలు ?

శాస్త్రి : విశేషాలకేమున్నాయ్ !

రంగ : అమ్మాయిని చూచారా ?

శాస్త్రి : బాగుంది. వెళ్లిం దెందుకు మరి? అబ్బాయినికూడా తీసుకెళ్ళాను.

రంగ : ఊఁ—

శాస్త్రి : అబ్బాయిని అమ్మాయి – అమ్మాయిని అబ్బాయి చూచుకొన్నారు. ఇద్దరికీ సమ్మతమైనట్లేవుంది.

రంగ : శుభం !

శాస్త్రి : మరి – నాన్నగా రెక్కడ !

రంగ : అడుగో ...పడుకున్నారు. గోపీ...నాన్నతో వెళ్లి చెప్పరా; శాస్త్రిగారొచ్చారని.

శాస్త్రి : ఎందుకూ, మనమే అక్కడ వెళ్లి మాట్లాడుదాం.

రంగ : అక్కర్లేదులెండి. నాన్నే ఇటొస్తారు. వెళ్ళి తీసుకురా.

(గోపి వెళ్లాడు)

రంగ : నాన్నగారి కదొక్కటే చింతయిపోయింది

శాస్త్రి : అవును పాపం! పెద్దవారైపోయారు. ఆఅమ్మాయి పెళ్లికాస్త అయిపోయిందనిపిస్తే......

రంగ : తొందరపడితే అవుతుందా ? కాలం కలిసిరావద్దూ!

శాస్త్రి : అదీ నిజమే,

(గోపి ముసలాయిన్ని పట్టుకొనివచ్చి మంచంమీద కూర్చోబెట్టాడు)

రంగ : నాన్నా...రామశాస్త్రిగారు.

ముస : శా...శాస్త్రిగారా! ఎప్పుడొచ్చారు.

శాస్త్రి : ఈరోజే వచ్చాను. మీ ఆరోగ్యం ఎలావుంది?

ముస : (ఎలావుంటే ఏమన్నట్లుచేయివూపి)చాలాసంతోషం— చిన్ననాటి స్నేహం బాంధవ్యంగా కూడా అవుతుంది. శుభస్య శీఘ్రం. ఏదో అయిపోయిం దనిపించండి. అదీ ఒక ఇల్లాలై......ఊఁ— అమ్మాయిని చూచారా?

శాస్త్రి : ఆఁ అబ్బాయికూడా చూచాడు.

ముస : ఊఁ—ఇంకేం? ముహూర్తం చూడండి. ఏమంటారు ?

శాస్త్రీ : మాదే మభ్యంతరముంది?

రంగ : మరి మాదేనా అభ్యంతరం ?

శాస్త్రి : అంతేగా !

రంగ : అంటే ?

శాస్త్రి : అబ్బాయి విషయం కాస్త ఆలోచించండి.

రంగ : అబ్బాయి విషయం అంటే ?

శాస్త్రి : వాడికింకా పై చదువు చదవాలని వుందట.

రంగ : అయితే యిప్పుడల్లా పెళ్ళి చేసుకోడా ?

శాస్త్రి : అది కాదు. మాకేమో ఇంకా వాణ్ని చదివించే అవకాశం లేదు. ఇప్పటికే చాలావరకు సంసారం వాడి చదువుకని చితికిపోయింది. అసలు వాడు పెళ్ళి అక్కర్లేదంటున్నాడనుకోండి.

గోపి : అలా అయితే అతణ్ని అనవసరంగా శ్రమపెట్టకండి పాపం !

రంగ : అది సామాన్యంగా కాలేజీ కుర్రాళ్ళందరూ అనే మాటే లెండి. పెళ్ళక్కరలేదనడం అదొక ఫ్యాషనై పోయింది.

శాస్త్రి : వాడొకటే పాయింటు చెప్తున్నాడండి. వాడి పై చదువు సాగే అవకాశమేమన్నా ఉండేట్టయితే...

రంగ : అంటే మీ అభిప్రాయం ?

గోపి : అభిప్రాయానికేముంది ? ఆ చదువు కావలసిన డబ్బంతా మనం అచ్చుకోవాలి. అంతేగదండీ ?

ముస : గోపీ ! నువ్వూరుకో ! నీకెందుకు ?

శాస్త్రి : వాడనుకునే చదువంతా సాగాలంటే కనీసం పదివేలన్నా కావాలి.

గోపి : ఇంతవరకూ అతని చదువుకు మీరు పెట్టిన పెట్టుబడి ఇవ్వనక్కర్లేదాండీ.

రంగ : గోపీ !

శాస్త్రి : పిల్లాణ్ణి నా మాపిల్లకు మీరు పెడుతూన్నట్టేగదండీ? రేపు వాడే పెద్ద వుద్యోగమో చేస్తే సరా అమ్మాయేగా సుఖపడేది

గోపి : అవునవును; మీ పిల్లాడేం సుఖపడడు.

ముస : ఒరే! నువ్వూరుకో ! వెళ్ళవతలకి !

గోపి : మీరు ఎక్కడనుంచి తెచ్చిస్తారో తీసుకొచ్చి సమర్పించండి కట్నం...నాకెందుకు ?

శాస్త్రి : ఊరుకో బాబూ...అంత వుడు కుంకకూడదు...?

గోపి : ఆఁ...

రంగ : శాస్త్రిగారూ! నామాట వినండి. మా స్థితిగతులు మీకు తెలియందికాదు. మీరే బాగా ఆలోచించండి! తరువాత మీ యిష్టం.

గోపి – శాస్త్రిగారూ! ఎక్కడన్నా ఒక బ్యాంకి చూడండి.

శాస్త్రి : దేనికి ?

గోపి .. అమావాస్యపూటగా బయల్దేరుదాం, కొల్లగొట్టడానికి.

ముస – ఒరే – పెద్దాయనతో ఏమిట్రా ఆ పరిహాసాలు?

గోపి – పరిహాసాలు కావు. మరి ఆయన మాట్లాడేదేంటి! పరిహాసం కాకుంటే! మనపిల్లే సుఖపడుతుందట. సుఖపడుతుంది.

శాస్త్రి - పిల్లంటే పిల్లాడు పిల్లాడంటే పిల్లేగా ! వాళ్ళిద్దరూ భార్యాభర్తలైంతర్వాత ?

గోపి : అప్పుడు మీ పిల్లాడేలా భర్తవుతాడండీ! మా పిల్లే భర్తవుతుంది.

రంగ : ఒరే ! నిన్ను మాట్లాడొద్దన్నానా?

గోపి: అవునన్నయ్యా! అక్కయ్యే భర్తవుతుంది. భరించేవారు భర్త...భరించబడేవారు భార్యా. మనం పెట్టుబడిపెట్టి ఆ పురుషుణ్ణి చదివించి, ఇంకా అక్కయ్యభార్యనిపించుకో వలసిన కర్మేమొచ్చింది ?

శాస్త్రి : మరీ విడ్డూరంగా మాట్లాడుతున్నావే అబ్బాయి.

గోపి : విడ్డూరమేముంది! యథార్థం.

మున : శాస్త్రిగారూ! ఆ పిల్లకుంకతో ఏంటిలెండి ! మనిద్దరం చిన్నతనంలో ఒకటిగా అధ్యయనం చేసుకున్నాం. మంచి సాంప్రదాయపుకుటుంబాలు. చిన్ననాటిస్నేహం వృథా పోనివ్వకండి...నామాట శాస్త్రమన్నించండి, నే నేమో కాటికికాళ్ళు చాచుకున్నాను. దానిమెళ్లో ఆమూడుముళ్లూ పడితే హాయిగా కళ్లుమూసేస్తాను. నన్ను చూచన్నా మీరు...

శాస్త్రి : చూడండి, మీ రింతగా చెప్పాలా? నాకేమీ అభ్యంతరంలేదు. అమ్మాయి రత్నంలాంటిది. ఇంటికి మహాలక్ష్మి వచ్చినట్లే...కానీ, అబ్బాయి మరీ మొండివట్టు

పడుతున్నాడు. ఎంత చెప్పినా వినడంలేదు; మనవాళ్ళు రా, మంచిసంబంధంరా. అని ఎంతో చెప్పాను.

ముస : నామాట వినండి. వాడు-వాడొక్కడూ నానా అగచాట్లుపడి నాలుక్కాసులు తెచ్చివేస్తుంటే యీసంసారం గడవడమే కష్టంగావుంది? మీకు తెలియందికాదు. నేను... నేను వాళ్ళకు పెట్టిం దేమీ లేదు. రెక్కలాడితేవుంది; లేకుంటే లేదు. ఈ స్థితిలో............

గోపి : నాన్నా మీరు వూరొక్కరూ ?

ముస : మధ్య నీదేంటిరా ?

రంగ : ఏమిటా నైచ్యం ? ఎందుకలా ప్రాధేయపడతారు ?

ముస : నువ్వు నోరుముయ్యి ముందు. శాస్త్రీగారూ ! పదివేలరూపాయలు. పదివేలు అడగటం...

గోపి : పదివేలుకాదు - పదిదమ్మిడీలైనా యివ్వలేం.

ముస : అలాగని ఆడపిల్లకు పెళ్ళిచేయకుండా వుంటావట్రా ?

గోపి : వుంటాం. ఏం ?

ముస : సరేలే నువ్వొళ్ళు.

గోపి : ఏమైనాసరే, కట్నం యివ్వటానికి వీల్లేదు. కట్నం కడితే చేసుకునే మగధీరు డీయన ఒక్కడేకాదు,......

శాస్త్రి : అదే-దీన్ని మీరు కట్నంగా భావిస్తారనే నాభయం. కట్న మెందుకండి...నీచం !

గోపి : మరి యీ పదివేలను మీభాషలో ఏమంటారండీ ?
శాస్త్రి : విద్యకోసం అడుగుతున్నాం. విద్యాహీనుడైన పురుషుడు పశువుతో సమానంకాదూ !

గోపి : ఆడదాని ద్వారా డబ్బుసంపాయించేవాడు భోగం వాడుకాడూ.

రంగ – గోపి...
ముస – ఒరే – గోపీ–

గోపి – అందరికీ కోపాలే పోనీ...నాకెందుకు. ఎక్కడనుంచి తెస్తారో; తెచ్చివ్వండిమరి. ఇంట్లో సప్పగింజ లేదు; మంచి గుడ్డపీలిక లేదు. వేలువేలు కట్నాలిద్దాం.

శాస్త్రి – అయితే రంగనాథం, ఏమంటావ్ ?
రంగ – అనడానికేముంది మీకు తెలియంది. మీరే ఆలోచించండి.
శాస్త్రి – మే మాలోచించే దేముంది. మీరే నిర్ణయించండి. మీకీ పదివేలేం పెద్దండి ?
రంగ – హుఁ. మీ కళ్ళకలా అగుపిస్తున్నందుకు సంతోషం.
శాస్త్రి – ఒక్క గుడ్డలవ్యాపారం లైసెన్సులోవస్తుంది 4 వేలు కావాలన్నా.
రంగ – శాస్త్రిగారూ !
శాస్త్రి – (నిర్ఘాంతపోయూడు)

రంగ : అలా బంధువులైతే [illegible] వస్తేవాళ్ళం [illegible]. మీరు చాలా [illegible] భావిస్తున్నారు. [illegible].

శాస్త్రి : [illegible] గడించేమార్గం చెప్పాను.

రంగ : చాలా సం[illegible]షం [illegible] !

శాస్త్రి : [illegible] !

గోపి : [illegible].

రంగ : శాస్త్రిగారు ! [illegible] ఆ [illegible] [illegible] మా అబ్బాయి మా [illegible] తిరగేట్లు చేసుకోగలం. తెలిసిందా!

గోపి : [illegible] ఆ [illegible] పెట్టి మీ అబ్బాయికి బదులు ఆ [illegible] పెళ్ళి చేసివాళ్ళం. తెలిసిందా ?

రంగ : ఇక మీరు వెళ్ళవచ్చు.

గోపి : [illegible].

ముస : ఒరే! ఒరే! [illegible] ఆ [illegible].

శాస్త్రి : సరే, నే వస్తానండీ .

ముస : ఛీ [illegible]! శాస్త్రిగారూ—శాస్త్రిగారూ ?

శాస్త్రి : ([illegible])

ముస : అయితే ఇంతేనట్రా? అది అలా వుండిపోవాల్సిందే నట్రా! ఇంతబ్రతుకుబ్రతికీ ఈ అప్రతిష్ట పడాల్సిందేనా ? నేనిలా ఈ చింతతో చావాల్సిందేనా ! నా కర్మ ! నాకా యోగంలేదు. దానికా రాతాలేదు.

గోపి : అదికాదు. మనకు గతిలేదు.

ముస : ఎక్కడున్నా పోసిపెట్టుంటే మీరొక మొనగాళ్ళు కావాల్రట్రా ?

రంగ : ఎక్కడనుంచి తీసుకరమ్మంటావు – నన్నేం చావ మంటావా ?

ముస : ప్రపంచములో ఎవరూ పెళ్ళిళ్లుచేసుకోవడంలా? అందరూ మనలాగేవున్నారా !

గోపి : ఆఁ! పెద్దవాళ్లు గడించి పోసి పెట్టిన గంటుంది మనకు.

ముస : ఆఁ! అవున్నాయనా అవును. నేనేమీ గడించిపోసిపెట్ట లేకపోయాను. మిమ్మల్ని కన్నాను; పెంచాను, సంసారం మీా నెత్తినవేశాను! జబ్బునపడ్డాను! ఇంకాబతికేవున్నాను. పాపంచేశాను. మిమ్మల్ని అన్యాయంచేశాను. అందుకే ...అందుకే నాకు చావైనా రాదు.

(అని కూలిపోబోగా గోపీవచ్చి పట్టుకున్నాడు)

గోపి : నాన్నా! నువ్వెళ్ళిపడుకో! (మెల్లగాతీసుకొని వెళ్ళాడు)

రంగ : (అలాచూస్తూ నిలబడ్డాడు)

ఇల్లాలు : (వచ్చింది) ఇప్పుడే పాలుతాగి పండుకున్నాడు.
అబ్బాయి. ఏం తగ్గాలేదు.
(బయట టపాకాయలపేళ్లు)

రంగ : ఏమిటది ?

ఇల్లాలు : పక్కింటి పిల్లలు టపాకాయలు కాలుస్తున్నారు.
దీపావళి వస్తూందిగా !

రంగ : దీపావళి – దీపావళి – పిల్ల లెక్కడ ?

ఇల్లాలు : చూస్తూ కూర్చున్నారక్కడ. చివరికి వాళ్ళకొక్క
పెట్టన్నా తీసుకరాకుంటే బతకనిచ్చేటట్టుగా లేరు వాళ్ళు.

రంగ : దీపావళికా ! మనకేం దీపావళి !

ఇల్లాలు : ఇంట్లో పప్పుగింజ లేదండి.

రంగ : ఊఁ ! (జాబు చించి చదువుకుంటున్నాడు)

గోపి : (వచ్చాడు)

ఇల్లాలు : రేపు మీ తాతగారి తిథి.

గోపి : తిథి.........! శర్మ అద్దెకోసం పదిసార్లువచ్చి వెళ్ళా
డన్నయ్యా.

రంగ : ....

గోపి : వదినకు టానిక్కు తేవా లన్నయ్యా.

ఇల్లాలు : (వద్దని, సైగ జేసింది)

రంగ : దినం గడవనీవోయ్ టానిక్కులకు పోదాం.

ఇల్లాలు : కష్టాలు పూర్తిగా అయిపోయినాయ్. రేపు రేషన్ తెప్పించుకోవాలి.

రంగ : మీా అక్కయ్య వ్రాసిన జాబు చదివి వినిపించరా మీా వదినెకు.

గోపి : (జాబు చదువుతున్నాడు.) "నావిషయం గురించి మీారు గూర్చే కలవరపడకండి. కట్నాలకని ఋణాలు చేయకండి. నాకర్మం ఎలాగుంటే అలా జరుగుతుంది" (దుఃఖం పొంగి ముఖం కప్పుకున్నాడు).

రంగ : డబ్బు...డబ్బు... డబ్బు...... (ఇటుటు పిచ్చిగా తిరిగి) పదండి, పదండి, అందరం ఏకంగా కట్టగట్టుకొని చస్తాం. (కూలబడ్డాడు)

గోపి : (అక్కడ నిలువలేక వెళ్లాడు)

ఇల్లాలు : రంగనాథాన్ని సమీాపించి ఒక్కక్షణం నిలబడి అతన్ని చూస్తూ పొంగివచ్చే దుఃఖాన్ని పుకొని) ఇటుచూడండి

రంగ : (తలయెత్తి సీతకన్నీరు చూచి) ఎందుకు కన్నీళ్లు పెట్టుకుంటున్నావు ?

ఇల్లాలు : (దుఃఖంపొంగి చేతుల్లో ముఖం కప్పుకొంది.)

రంగ : ఛీ ! ఏమిటది ! పూర్ణో... ఎందుకు చెప్పు ?

ఇల్లాలు : మీా రెందుకు ఆమాట ఎప్పుడూ పూర్ణే అంటుంటారు ?

రంగ : ఏమాట ?

ఇల్లాలు : ఆఁ ఊఁ— అంటే వస్తాం వస్తా మని!
రంగ : పిచ్చిదానా! ఏదో ఒకనాడు చావక తప్పుతుందా?
ఇల్లాలు : చాల్లెండి. వేదాంతం! అలాగని యెదా స్తమానం ఇదే జపమా?

రంగ : అలా జపం చేస్తుంటే చావంటే భయంపోతుంది. అదీ గాక పాపం ఇప్పుడు బతుకుతున్నామనేగా మన్ననుకోడం? కేవలం పొరపాటు. మనం భూమిమీద పడ్డ క్షణం నుంచీ చావడం మొదలెడతాం. ప్రతిక్షణానికీ కొంత చస్తూంటాం. ఆ చావడం ఆగిపోవడాన్నే మనం సామాన్యంగా చావంటాం. నిజంగా ఆ క్షణాన్నుంచే మనం బ్రతకడం మొదలుపెడతాం. చావనేది......

ఇల్లాలు : అబ్బ! ఇక చాల్లెద్దురూ చావు జపం.
రంగ : సీతా!

ఇల్లాలు : ఏం?
రంగ : (కాస్సేపు ఆమె కళ్ళల్లోకి చూస్తాడు)

ఇల్లాలు : ఏమి టలా చూస్తున్నారు?

రంగ : (దగ్గరకు తీసుకుని బుగ్గ నిమురాడు. తలమీదనుంచి చెయ్యిలా జార్చాడు; ఒక నిట్టూర్పు వదలి)

ఇల్లాలు : ఏమిటండీ— ఎందుకలా చేతులు వణుకుతున్నాయి. ఏమిటండీ?

రంగ : (చేతులు చూచుకొని) అవును...వణుకుతున్నాయి. సీతా...మన పెళ్ళిరోజు నీకు జ్ఞాపకముందా ?

ఇల్లాలు : (సిగ్గుకొంచెం కలిగినా) ఇప్పుడెందుకండీఆవిషయం.

రంగ : నీకు జ్ఞాపకముండదు. నువ్వప్పుడు చిన్నపిల్లవి. నేనింకా చదువుతున్నాను. నువ్వారోజు కమ్మగా కష్టాలెరుగని కంఠంతో వీణ మీటుతూ పాడుతున్నావు విన్నాను. నాకదోలా అనిపించింది. పెళ్ళి చేసుకోవాలనే అనిపించింది. నేనప్పుడు కవిత్వంవ్రాసేవాణ్ని. నేను పాటలువ్రాస్తూంటే నీవు పాడుతూ వుంటే, యిద్దరం కలిసి ఏదో స్వర్గలోకానికి తేలిపోదామనిపించింది. నాలుగుసంవత్సరాలన్నా కాలేదు. ఆ ఆశలన్నీ పోయినై. నీ కంఠంలో కమ్మదనంపోయింది. నాకవిత్వం నాశనమైంది. బ్రతుకే బండబారిపోయింది.

ఇల్లాలు : ఏమిటండీ! వూర్కోరూ ? చూడండి... నాకు భయంగా వుంది.

రంగ : (దగ్గరగాతీసుకొని) సీతా ! ఆబంగ్లా ఆ మూడంతస్థుల మేడ...ఎప్పుడన్నా వెన్నెల్లోచూచావా నువ్వు ?

ఇల్లాలు : ఎందుకు ?

రంగ : చూచినప్పుడు నీకేమనిపిస్తుంది ?

ఇల్లాలు : బాగుందనిపిస్తుంది.

రంగ : అంతేనా? అలా ఒక్కరోజు – కాదు – ఒక్కరాత్రైనా జీవితములో వుండగలమా అనిపించదూ ?

ఇల్లాలు : బాగుంది; ప్రపంచంలో అందరికీ బంగ్లాలొస్తాయా ? అందరూ లక్షాధికార్లవుతారా ? వూరికే ఆశపడితే ఏం లాభం ?

రంగ : ఆశ కాదు. బంగ్లాలు, లక్షలు అక్కర్లా. హాయిగా ఒక్కరోజైనా ఏచింతా చీకు, లేకుండా వుండే కాలం వస్తుందా, మన బతుకుల్లో... లేదు... సీతా... లేదు.

ఇల్లాలు : విూరు వూరుకోరూ ?

రంగ : సీతా ! (వెర్రిగా ఆమెనుచూస్తూ చెక్కిలికి చేయి ఆనించి ఒక్కక్షణం ఏదో లోకంలో వున్నాడు. "ఠాంఠాం" అని ఎనిమిదిగంటలు ఠాణాలో కొట్టారు.)

రంగ : (తేరుకొన్నాడు. బయటనుంచి "సార్" అని కేక)

ఇల్లాలు : ఎవరు ?

బయట : అయ్యగారున్నారా ?

ఇల్లాలు : ఏం ?

బయట : కలెక్టరుగారు పిల్చుకరమ్మన్నారు. అర్జంటు పనుందట.

రంగ : ఆఫీస్ ! రాత్రి ఎనిమిదిగంటలకు ఆఫీస్. ఏమిట్రా ?

బయట : గుడ్డల లైసెన్సులు, సిమెంటుపర్మిట్లు అప్లికేషన్లూ పట్టుకొని వెంటనే రమ్మన్నారండీ.

రంగ : సరే ఇదిగో వస్తున్నా. కానీ... కానీ! గానుగెద్దుకు గంతకట్లు.

ఇల్లాలు : అదేమిటి ?

రంగ : అదిగో ఆ కోటు అందుకోమని ?

ఇల్లాలు : (కోటు తెచ్చిస్తుంది)

రంగ : (కోటు వేసుకుంటూ) ఈ కోటెందుకు తగిలిస్తానో తెలుసా ?

ఇల్లాలు : ఏమో నాకేం తెలుసు ?

రంగ : ఇదిగో — ఈ షర్టు చిరుగులు దాచిపెట్టడానికి. ఇదీ మన బతుకు. ఇదే మన గొప్ప — గౌరవం (వెళ్తున్నాడు)

ఇల్లాలు : (ఆపి) మబ్బులేసుకున్నాయి. వర్షం వస్తుందేమో గొడుగు పట్టుకెళ్లండి.

రంగ : ఆ గొడుగున్నా ఒకటే లేకున్నా ఒకటే !

జవాన్ : (మళ్ళీవచ్చాడు)

రంగ : ఏమిట్రా ?

జవాన్ — దయాల్ సేట్ తమకోసం మళ్ళీ పంపినాడండీ. హోల్‌సేల్ వ్యాపారం లైసెన్సు కోరుతున్నాడు. మంచీ చెడ్డా తెలిసినవాడు. మిమ్మల్ని అన్యాయం చేయడు. మంచి చెయ్యి యిటువంటి విషయాలలో.

రంగ : సరే పో.

జవాన్ — మీకేం తెలియందేముంది ? పిల్లాపల్లా గలాళ్లు. నడికట్టుకు కూర్చుంటే ఏంలాభం చెప్పండి.

రంగ : సగే ! నీకెందుకు ? నువ్వెళ్ళు.

ప్రకాశ్ : (వెళ్ళాడు)

రంగ : పెళ్ళాంబిడ్డా గలవాణ్ణి. మడికట్టుకు కూర్చుంటే లాభం లేదు.

ఇల్లాలు : ఏమిటండీ !

రంగ : చావాలన్నా బ్రతకాలన్నా అన్నదే సమస్య ! లంచం తీసుకోవటం పాపం. పాపం అంతకన్నా పాపం. పెళ్ళాం బిడ్డా గలవాణ్ణి. మడికట్టుకు కూర్చుంటేలాభంలేదు. (లాంతరు తలకుతగిలి వూగుతూంది. చూచి) అవును, మడికట్టుకు కూర్చుంటే లాభంలేదు. (లాంతరు ఆపాడు; సీత అలాగే చూస్తూ నిలబడ్డది)

గోపి : (వచ్చాడు)

హోయి హోయి యీ సంసారం
అప్పుల కుప్పల సంసారం
హోయి హోయి మన సంసారం
మోటర్ పెట్టెలో సంసారం.

ఇల్లాలు : (నవ్వి) మంచిపాటే కట్టావ్. మీ అన్నయ్యలా నువ్వూ కవిత్వం చెప్తున్నావే.

గోపి : ఇదికవిత్వంకాదు. యథార్థం. ఇప్పుడేబజార్లోవిన్నాను గ్రామఫోను రికార్డు; ఎవరో సినిమాలో వ్రాశారు.

హాయి హాయి యీ సంసారం
నవ్యమధుర సుఖ సంసారం
హాయి హాయి మన సంసారం
దివ్యమధుర సుఖ సంసారం...అని.

ఇదీ కవిత్వమంటే. ఆ రాసిన కవికి సంసారం అంటే ఏమిటో అంతు పట్టినట్లు లేదు.

ఇల్లాలు : అది సినిమా సంసార మేమోలే.

గోపి : నిజమే ! సినిమాలలోగూడా మన ఏడుపుగొట్టుసంసారాలే చూపాలి వస్తున్నాయ్. ఆఁ...ఇదిగో ఆస్పత్రి అంతా తెచ్చాను. ఇది చిన్న వాడికి, ఇది పెద్దవాడికి, ఇది నాన్నకి – ఇది నీకు.

ఇల్లాలు : నా కెందుకు ?

గోపి : ఆ కాళ్ల నొప్పులూ అవీ తగ్గుతాయట.

ఇల్లాలు : ఆఁ తగ్గుతాయి ! ఇంకొకచో తగ్గటం.

గోపి : చిన్నవాడికట యీ పొట్లం. వెంటనే వేసేయి. నోట్లో వేసి కాసిని నీళ్లు పోసేమన్నాడు.

ఇల్లాలు : (ఆ పొట్లాం పట్టుకొని వెళ్తోంది. బయటనుంచి గోపీ అని కేక)

గోపి : ఆఁ. (వెళ్ళి చూచి) రారా ! రా ! ఫర్వాలేదు రా ! జాగర్త. అక్కడ మురుగు కాలవుంది. మోటర్ సైకిల్లో వచ్చావా?

బయట : కార్లోనే వచ్చా !

గోపి : చిన్న కారా ? పెద్దకారా ?

(ఒక పంర్రివాడు మంచి దుస్తులతో. కాళ్లకు కళ్లకు జోళ్ళున్నాయి. క్రాపున్నగా నవ్వుతున్నాడు. చేతికి వాచి, మెడలో గొలుసు, (వేలికి నైసైన వుంగరం)

కుర్రా : (వస్తూ)ఆస్టిన్ వైట్ !

గోపి : టెన్నిస్ కెళ్ళి వస్తున్నావా ?

కుర్రా : ఆఁ ! నీ రూమెక్కడా...వంటింట్లోకి తెచ్చావు?

గోపి : ఇదే నా రూం.

కుర్రా : వంటిల్లా ?

గోపి : అవున్రా బ్రదర్. మాకిదే కిచెన్, ఇదే రీడింగురూం, ఇదే బెడ్ రూం, ఇదే డ్రాయింగ్ రూం. ఇదిగో ఈనాల్గు గోడలే ఇల్లంతా.

కుర్రా : ఊఁ. వస్తారా ! (ఎప్పుడు చెప్పమా అని)

గోపి : ఆగరా బ్రదర్ ! కాస్త వుండు. అంతకష్టంగా వుందా యిక్కడుంటటం ?

కుర్రా : గాల్లేదురా !

గోపి : బయటకూడా లేదు. ఉక్కబెట్టేస్తూంది. వర్షం వస్తుందేమో? విసురుతా కూర్చో.

కుర్రా : పోగలా ?

గోపి : పొయ్యి ఆర్పేస్తాలే. పొయ్యిలో నీళ్లు చల్లాడు.) ఊఁ ఎక్కడికి కెళ్తున్నావు ?

కృ॥రా : ఏమిట్రాయింటికి.

గోపి : అ[illegible] ?

కృ॥రా : ఏన్ డాన్సురా ?

గోపి : అయితే ?

కృ॥రా : మిస్టర్ శేఖర్‌గారు డాన్సు నేర్పుతున్నారు.

గోపి : అదేమిట్రా ! న్యూసే ! ఇంగ్లీషు డాన్సా ?

కృ॥రా : కాక...? డాం భరతనాట్యమనుకున్నావా ? ఏదో వాసనరా !

గోపి : నీ దగ్గిరే.

కృ॥రా : నాన్ సెన్స్.

గోపి : నీదగ్గరేరా అంటే; ముఖం కూటికూరా, ఒళ్లు యూవినింగ్ యిన్ పారిస్.

కృ॥రా : అదికాదురా ఫూల్! ఇక్కడేఏదో వాసనరాఅంటే...

గోపి : వాసనకాదు. కంపు, ముసక్కాలన వుందిలే.

(ఇల్లాలు ఇంట్లోకివచ్చి ఎవరో వుండటంచూచి తిరిగి వెళ్లింది)

కృ॥రా : వెళ్దాం రారా. నీకేమన్నా పనుందా ?

గోపి : నీ కొక్క క్షణం ఇక్కడ నిలవాలంటేనే ఇలావుంటే, మేము సంసారముంగా ఇందులో కాపురమున్నాం; ఇంకా వుంటాంకూడా.

కృ॥రా : చస్తే వుండలేన్నేను. అసలు నా లెట్రిన్ ఎంత

నీట్‌గా వుండాలో తెలుసా ? కొంచెం వాసనేసిం దంటే చావబాదేస్తారు నాకర్తం.

గోపి : మీ నౌకర్ల ఇళ్లు ఎలావుంటాయో తెలుసా ?

కుర్రా : అదెవరికి కావాలోయ్ ?

గోపి : అవున్రా అవును ! పెద్దవాళ్లెవరో అన్యాయాలు అక్రమాలు చేసి ఎందరికడుపులో కొట్టోసంపాయించి పెడితే నేనూ సెంట్లుపూస్తాను. దానాలూ చేస్తాను.

కుర్రా : ఉండిందిరా కడుపు !

గోపి – సరే వుండాలోయ్ రా! నన్ను రెచ్చగొట్టావంటే బూతులు మాట్లాడుతా.

కుర్రా – ఏం ? ఎందుకు ? మిమ్మల్నెవరు సంపాయించ వద్దన్నారు.

గోపి : శేఖర్ ! ఇప్పుడు సంపాయిస్తున్నది మీ నాన్న కాదు. మీ నాన్న తెలివితేటలూ కాదు! డబ్బు. డబ్బు డబ్బును సంపాయిస్తుం దీకాలంలో–అంతే–ఇప్పుడు నువ్వు సుఖపడు తున్నది నీ తెలివితేటలవల్లా, అర్హతవల్లా, నీకష్టంవల్లా కాదు. కేవలం డబ్బుగలవాడికి పుట్టినందువల్ల. తెలిసిందా? పదీ నాలుగురోజులు నువ్వు లక్షాధికారి కొడుకివి కానను కొని బతకటపడిరా తెలుస్తుంది; నువ్వేమాత్రం బ్రతగ్గలవో !

కుర్రా : సరే, నే వెళ్తున్నానురా !

గోపి : ఆగు. కోపంవచ్చిందా ? కాస్త నిదానంగా కూర్చొని
ఆలోచించు; నీకే తెలుస్తుంది. వున్నదున్నట్లు చెప్పా
లంటే నీకన్నా తెలివితేటల్లో నేనేం తీసిపోయాను ?
నువ్వింకా నాలుగుసార్లు—పంచెయాత్రలుకొట్టావుయింటర్లో.
నేను పాడుతాను. యాక్టర్ని, పెయింటర్ని; ఇన్ని వుండి లక్ష
లేకపోతే శేకపోయె ... నిశ్చింతగా బ్రతికే యోగం
లే దెందుచేత ? చెప్పు ! నువ్వు కేవలం లక్షాధికారికి
పుట్టినంతమాత్రాన...

కుర్రా : (ఛపీమని గోపిచెంప మోయించాడు)

గోపి : (ఒక్క క్షణకాలం ఏమీ ఆలోచక స్తంభించిపోయి) కొట్టా
వట్రా !

కుర్రా : వచ్చేటట్టుంటే రా, డ్రైవింగ్ నేర్పిస్తా (వెళ్ళాడు—
ఇల్లాలు వచ్చింది)

గోపి : (లెంపకాయ పుడికి చూచుకొంటున్నాడు)

ఇల్లాలు : ఏం ? చెయ్యి దురుకా అబ్బాయికి ! ఎవరతను ?

గోపి : నువ్వంతా చూస్తున్నావా వదినా ?

ఇల్లాలు : ను వ్వేమన్నావని ?

గోపి : నిజం చెప్పాను. ఇకముందు వీళ్ళకు పట్టబోయే గతి
చెప్పాను. పిత్రార్జితం పెట్టుకొని — హాయిగా బతకొచ్చను
కొంటున్నారేమో ! ఇక సాగ వా ఆటలు.

ఇల్లాలు : నీకు పిచ్చిపడుతుందేం ?

గోపి : కాదు వదినా ! వస్తుంది. ఆ కాలం వస్తుంది. పనిచేసే వాడికే తిండి – డబ్బూ – సుఖం వుంటుంది. ఈ సోమరి పోతు వెధవలు–

ఇల్లాలు : ఛత్ వూర్కో.....

గోపి : ఈరోజేమిటో అమితంగా వాగుతున్నాను.

ఇల్లాలు : ఇదిగో ఈలా దెబ్బలు తినడానికే.

(బయటనుంచి "రంగనాథంగారను" కేక)

గోపి : ఎవరు ?

బయట : నేనండి... శర్మను,

గోపి : శర్మో – శర్మో !

ఇల్లాలు : కాస్త నోరు తగ్గించుకో బాబూ! ఆయన లేరండి.

శర్మ : ఏమమ్మా ! ఆవైపు వచ్చారా ఖాళీచేయాలనినాలుగు రోజులైంది చెప్పి. ఇంకా మీరు అలాగే వున్నారు. పాపం వాళ్లు తొందరపడుతున్నారు. ఆయనొస్తే కాస్త చెప్పండి.

గోపి : ఏవైపు వచ్చారా వదినా ?

ఇల్లాలు : ఏమో – నాకేం తెలుసు ?

గోపి : ఏమండి శర్మగారూ? ఇలా లోపలికి రండి.

శర్మ : (వచ్చాడు)

గోపి : ఏవైపు వచ్చారండి ?

శర్మ : అదుగో, ఆ ముసలాయన్ను పడుకోబెట్టి వున్నారే అది.

గోపి : అసలెందుకు ఖాళీచెయ్యాలి ?

శర్మ : ఎందుకంటే వేరే యింకొకరు వస్తున్నారు అందులో కాపురానికి.

గోపి : వసారాలోనే ?

శర్మ : అద్దొరక్కే ఎండకు వస్తున్నారు !

గోపి : అదేమిటండీ ? ఇచ్చే వాళ్ళ కన్నా వుండక్కర్లా ఇంగితం ?

శర్మ : తీసుకొనేవాళ్ళకుండక్కర్లేదు ఇచ్చేవాళ్ళకే ముచ్చింపవమ్మా ?

గోపి : అలాగని వసారాలో కాపురాలు పెడతారా ?

శర్మ : మేం పెడుతున్నామా? తలదాచుకోటానికి కాసంత నీడలేదండీ, ఏదో కొంచెం చోటివ్వండని వాళ్ళావేళ్ళా పడితే ఇంకేంచేస్తాం ?

గోపి : అయ్యోపాపం ! ఎంత కనికరమండీ మీ గుప్తాగారికి! వాళ్ళను దయతలచి ఆ వసారా యిస్తున్నారన్నమాట. అంతేగాని డబ్బు చేసుకోటానిక్కాదు.

శర్మ : ఇదిగో అబ్బాయి, యీ వాదన అంతా ఎందుకునీకూ నాకూ ! ఇచ్చేవాడు ఆయన, వుండేవాళ్ళు వాళ్ళు, మధ్య మనకేంపని ?

ఇల్లాలు : దానికి అద్దె ఎంతండి ?

శర్మ : ఏ పాతికరూపాయలో వుంటాయి.

ఇల్లాలు : [illegible]

గోపి : మరేమనుకున్నా[illegible] ! ఇప్పుడల్లో ప్రతి అంగుళం రూపాయ[illegible]. [illegible] ఎంతపనన్నా చేస్తున్నారు[illegible] !

శర్మ : అబ్బాయ్ ! ఎందుకొచ్చింది చెప్పు ఈ నోటీసు మనకు ?

గోపి : నరే లేవన్నా ! మనకు [illegible] ! ఎక్కడి న్యాయం [illegible] వసారా వేరు యిల్లు వేరవుతుందటన్నా? ఇల్లొకరికిచ్చి వసారా వేరొకరికిస్తారా? ఇదేనా న్యాయం? అదేమంటే నోటి దుడుకంటావ్ !

శర్మ : ఇదిగో అబ్బాయ్ ! నువ్వు కుర్రాడివి. నీకో మాట [illegible] ఇష్టమైతే వుండండి. లేకుంటే యీ క్షణం ఖాళీ చెయ్యండి. [illegible] వున్నారు కూడా. [illegible] రావడానికి. తెలిసిందా?

గోపి : అయితే వసారా వేరే అంటారు !

శర్మ : అవును.

గోపి : శర్మగారూ ! ఇది మీరు మనస్ఫూర్తిగా అంటున్నారా, లేక గుమస్తాగారి గుమస్తాగా మాట్లాడుతున్నారా?

శర్మ : ఇదిగో...అది వేరే విషయం. నా అభిప్రాయాలు [illegible]. ఒకళ్ళదగ్గర నౌకరీ అన్నతరువాత వాళ్ళు చెప్పింది చెయ్యాలి...

ఇల్లాలు : అలాగని యింత అన్యాయమటండీ.

శర్మ : ఏంజేస్తాం చెప్పమ్మా ... అలావుంది ఇళ్ళకరువు. నేనొక్క మాటడుగుతా – మీరంతా గవర్నమెంటు వుద్యోగులుకదా ! గవర్నమెంటు హాయిగా యిళ్లుకట్టి మీకివ్వకూడదూ ?

గోపి : ఇవ్వకేం ? ఇస్తున్నారు. పెద్ద ఉద్యోగస్తు లందరికీ బంగళా లిస్తున్నారు.

శర్మ : వాళ్ళకెందుకు ?

గోపి : ఎందుకంటే అధికజీతాలు పుచ్చుకుంటున్నారు గనుక. ఇంగ్లీషువాళ్లే ఏర్పాటుచేసి వెళ్లారండీ యీ విధానం. ఎవడికి వేల వేల జీతాలో వాడికే అన్ని అలవెన్సులు, అన్ని సౌకర్యాలు...

శర్మ : ఇంగ్లీషువాళ్లు చేసిపోతే మనవాళ్లు న్యాయంగా మార్చరాదూ ?

గోపి : మనవాళ్లు ! !

శర్మ : మరింక డబ్బు సంపాయించటమే పనిగా పెట్టుకొన్న నాటుకోటు శెట్టియార్లనంటే ఏం లాభం చెప్పు. ఊఁ– సరే నాకెందుకీగొడవ ? వున్నట్టుంది చెప్తే వురివేసేకాలం యిది. ఏం ? మీరు వెంటనే ఖాళీచేయాలి.

గోపి : శర్మగారూ ! ఒకేమాట చెప్పమన్నారా ?

శర్మ : ఇక నాకేం పెండింగేం లేదు. ఖాళీ చెయ్యాల్సిందే. గుప్తా గారు వాళ్ళదగ్గర అడ్వాన్సు కూడా పుచ్చుకున్నారు.

గోపి : మీరు బ్రోకరేజీ పుచ్చుకోలేదూ ?

శర్మ : అది మీకెందుకూ ?

గోపి : ఇందులో దాపరికం ఏముంది లెండి, శర్మగారూ! సిగ్గు పడక్కర్లేదు. బాగా పబ్లిగ్గా జరుగుతున్న వ్యాపారమేగా? కనీసం ఒక్క నెల అద్దైనా మీ జేబులో పడందే మీరింత గట్టిగా మాట్లాడతారా అసలు.

శర్మ : అవును ! తీసుకున్నా! మీకెందుకూ ? వెంటనే ఖాళీ చెయ్యండి.

గోపి : వీల్లేదండీ.

శర్మ : ఏమిటీ ?

గోపి : ఖాళీచేయటానికి వీల్లేదు.

శర్మ : నువ్వు కుర్రాడివి, నీకెందు కిదంతా? మీ అన్నయ్యతో చెప్పు.

గోపి : చెప్పేదేమీ లేదు. ఖాళీ చెయ్యడానికి వీల్లేదు; అంతే.

శర్మ : అంతేనా ?

గోపి : అంతే; ఎవరితో చెప్పుకుంటారో చెప్పుకోండి.

శర్మ : గుప్తాగారితో పేచీలు పడటం అంత మంచిది కాదు.

గోపి : సంఘర్షణ లేదు. ఆయన్ను రమ్మనండి. మాట్లాడుతాం

శర్మ : ఈ దొరగారితో మాట్లాడ్డాని కాయన వస్తాడయ్యా !
గోపి : ఊ-ఆ దొరగారు చెప్తే మేం ఖాళీచేస్తామయ్యా !
శర్మ : ఏమిటి నీ దౌర్జన్యం ఆయన యింట్లో వుండి ?
గోపి : ఆ-ఆయనిల్లు అద్దెయిస్తున్నాం ధర్మంగా కాదు.
శర్మ : శ్రుతిమించిందే !
గోపి : మీడబ్బుకి కక్కుర్తి మించలా ?

ఇల్లాలు : గోపీ ఎందుకు మనకంత మాటలు ? వూరుకో రాదూ !

గోపి : ఏం ఖర్మాలా ! ఏంటాయన తల తీసేది ?

శర్మ : ఊఁ-సరే, చూశారుగా ? (వెళ్ళాడు)

ఇల్లాలు : ఏమిటిగోపీ ! తగవులు కొని తెచ్చుకుంటున్నావు?

గోపి : ఈ వెధవా మనలాంటివాడే. వాడి మోచేతినీళ్ళు తాగపడి వాడికిదంతా వీడే నేర్పిస్తాడు.

(వాకిట్లో బిచ్చగాడు)

మేడల్లో కులికినా,
గుడిసెల్లో కుమిలినా,
కట్టెల్లో ఒకలాగె కాలిపోవాలి !
బూడిదలో ఒకటిగా కలిసిపోవాలి,
వున్న నాలుగునాళ్లు వుబ్బిపోబోకురా !
కన్ను తెలియనిరీతి గర్వపడబోకురా !

గోపి : ఇదీ వేదాంతం ! ఆ కోటీశ్వరుడి చెవుల్లో ఇల్లు
కట్టుకొని చెప్పరాబాబూ; మా కెందుకీ వేదాంతం.

బిచ్చ : బాబూ! ఆకలి! మాడిపోతుండా !
గోపి : ఆహారశాఖామంత్రి నడుగు.
బిచ్చ : బాబూ! మారాజులు.

గోపి : ఏడ్చినట్టుంది. నీ కళ్ళకు మేం మారాజుల్లా అగుపిస్తు
న్నాం. వెళ్లు వెళ్ళు.

బిచ్చ : బాబూ కాఫీ అన్నా తాగుతా – అణా యివ్వండి
బాబూ !

ఇల్లాలు : అహో్యా విడ్డూరమా ! చూచావా: వాడు బిచ్చం
అడగడం ! కాఫీ తాగడానికి అణా కావాలట!

గోపి : ఏం ?

ఇల్లా : ఇంకానయం, తాగటానికని అడగలా వాడి ధర్మం !
ఒకవైపు కడుపు కాలుతుంటే యీకుంకలకి కాఫీకావాలి!
అందు కడుక్కు తినడమా ! బాగుందిది !

గోపి : ఏం వదినా! వాడు కాఫీతాగరాదేం!

ఇల్లాలు : వాడి బతుక్కి కాఫీయేతక్కువైందేం! మహామహా
మనమే ఒకపూట తాగితే తాగుతాం, లేకుంటే లేదు!
అయినా బిచ్చమడగడంలో ఆదర్జా యేంటి !
గోపి : ఓహో అదా ! మనం మాత్రం మన తాహతుకు
మించిన బ్రతుకు బ్రతకొచ్చు. అందుకోసం అడుక్కు తిన

లేక అప్పాలు చెయ్యొచ్చు. ఏ మహారాజానో మారాచికాడి లా ప్రతీకాలను వృబలాలునూ, చెనిమాలు డాంబికాలు, వర్ణాలు, నటించొచ్చు. అలవాట్లు చేసుకోవచ్చు! వాడు మాత్రం కాఫీ తాగరాదేం?

ఇల్లాలు : వుంటే ఎవరు తాగొద్దన్నారు?

గోపి : మనమెందుకే చేస్తున్నామూ యీ పనులన్నీ? మనం వుండేనా ఒకడు సంపాయిస్తుంటే ఇందరు కూర్చొని తినడం? మనకు జరుగుబాటుండేనా మనం కాఫీలు తాగడం, చదవడం, సినిమాలకెళ్ళటం? మనకన్నా వాడు చాలా నయం. యదార్థం చెప్పాడు కాఫీ తాగాలని వుందని, మనం పట్టి మోసం చేస్తాం ప్రెస్టేజి అనే బురఖాతో.

ఇల్లాలు : సరేలే నాయనా! నీతో ఎవరువాదిస్తారు. అన్నిటికీని ఎడ్డె మంటే తెడ్డె మంటావ్.

(బయటనుంచీ - అమ్మా - అని అరుపు)

గోపి : అదెవరు ?

ఇల్లాలు : పాల మనిషిలా వుంది.

గోపి : వచ్చినట్టుంది. ఇప్పుడేగా పాలు తీసుకు రావడం?

ఇల్లాలు : డబ్బుకోసం వచ్చినట్టుంది.

పాల : అమ్మా; ఎన్నా అమ్మా !

ఇల్లా : వారింట్లో లేరు. రేపు...

పాల : అదేమమ్మా ! ఎన్నిరోజులుగాదా చెప్తారే మాదిరి !
మీరూదా నాయమ్మా చెప్పండి! ఒకమాసం, రెండుమాసం!
మొదలు లేదీకూడా పూర్తైంది.

ఇల్లాలు : సరేనమ్మా ! ఏంచేస్తాం ! రేపు తప్పకుండా...

పాల : ఏం రేపమ్మా ! ఆయన నెప్పుడుదా యింట్లోవుంటారు!

ఇల్లాలు : నీకెందుకు ? రేపు నువ్వొచ్చేటప్పటికి తీసి వుంచుతాగా.

పాల : ఏమి రేపో! రేపు, రేపని నెలలుదా గడిచిపోయింది. మాకూ బిడ్డలు పాపలు వుంటారు. అడ్డామీలు గమనం వుంచుకోవాలి. మహారాజులు ! మీరూదా యిట్టచేస్తేఎట్లా!

గోపి : ఏడ్చినట్టుంది ! నీకూ మేం మహారాజులమా !

బిచ్చ : బాబూ ! మా రాజులు.

గోపి : మళ్ళా మొదలు. మహారాజులు !

పాల : పేదవాళ్ళం, మమ్మల్నిట్లా తిప్పితేదా మీకేం మంచి గాదు.

బిచ్చ : బాబూ ! లేదోణ్ణి.

గోపి : వెళ్ళు వెళ్ళు ! నీకాళ్ళడు చెప్పటం ?

బిచ్చ : బాబూ ! కలిగినోళ్లు.

గోపి : అఘోరించినట్టుంది, వెళ్లు. నల్లవేం ! యింకా చూస్తూ నిలబడతావు, నీకాళ్ళదూ చెప్పటం ! మరిలా !

బిచ్చ : ఓయమ్మో ! చెయ్యికన్నా నోరే పెద్దదిగావుంది నాతండ్రి.

పాల : ఇదిగోనమ్మా ! ఇన్నాళ్లిదా చూస్తిని. లేపిప్ప కంటే మర్యాదవుండదు. ఆఁఆఁ– (వెళ్ళింది)

గో – (ఒక్క క్షణం ఆలోచించి) ఏమమ్మా పాలమనిషీ?

ఇల్లాలు– ఎందుకు? దానితో కూడా తగూ పెట్టుకుంటావా?

గోపి : కాదు. నిజం చెప్తాను.

ఇల్లాలు : ఏమని ?

గోపి : రానీ – చెప్తాగా !

పాల : ఏమండీ–?

గోపి : ఇదిగో ! నేను నిజం చెప్తావిను. నీకు కష్టంగావున్నా సరే. లేవుగీవు అంతా వట్టిది. నీకిప్పట్లో డబ్బురాదు.

ఇల్లాలు : (ఇదేమిటని బిత్తరపోయింది)

పాల : ఆదెన్నాంగో – మొదత్తేదీకూడా పోయింది. ఇంకా కాందటే !

గోపి : మొదత్తేది మొదత్తేదీ నేలయిపోయింది. వున్న విషయం చెప్తున్నా. నువ్వు నాలుక పీక్కున్నా, గొంతు చించు కున్నా లాభం లేదు.

పాల : ఇదేనయ్యా మర్యాదా? పాలుతాగినప్పుడులే ఆ బుద్ధి. ఏన్నాంగో – చదువుకున్న వాళ్లు ! పెద్దవాళ్లు !

గోపి : నువ్వు లక్షణీట్టు ! చదువుకున్నంసునల్లే మాకీ అగ చాట్లు. లేకుంటే నీలా మేమూ నాలుగు బర్రెలు పెట్టు కొని పాలమ్ముకోమూ?

పాల : బలే బాగాదా మాట్టాడుతావు? ఆయనాఫీసుఎక్కడో చెప్పయ్యా. పోయి తగులుకటాం.

గోపి : నువ్వు సత్యాగ్రహం చేసినా లేనివాని కేంచేస్తాడు ?

పాల : అయితే – నా మాల్దానా ?

గోపి : కాదు. చచ్చేలోగా యిస్తాం; తప్పకుండా !

పాల : నిండా బాగావుంది. ఇదెన్నా మర్యాదెయ్యా! బిడ్డలకు డా పాలు కోరుతారు, పాపం అని పోస్తిమి. ఇట్టా యెగే స్తారనుకుంటే సుక్కపోస్తుమా ! మళ్ళా అంతా సదువు కున్న వాళ్లుదా! కాలుతాగుతురు, కాపీలు(అంటూ వెళ్లింది)

ఇల్లాలు : ఏమిటిబాబూ ! ఏమిటీపని?

గోపి : ఏం చేశానొదినా ? సత్యం చెప్పాను.

ఇల్లాలు : ఏం సత్యమో సత్యం! మరీ యింత సౌందర్యైతే ఎలాచెప్పు? పెద్దదాన్ని నేనున్నానే నేనా మాత్రిం చెప్పలేకేనా వూరుకుంది చెప్పు. ముందు వెనక లేమన్నా ఆలోచించావా గోపీ ?

గోపి : మరేం చేయమన్నావొదినా! ఎన్నిరోజులని దాన్ని ఆ దగా చేస్తుంటాం ? ఎన్నిరోజులని దానిచేత అమాట లనిపించుకుంటాం ?

ఇల్లాలు : అలాగని పిల్లల్ని... పసికందుల్ని, పస్తుపెట్టిచంపు తానంటావా ?

గోపి : వదినా ?

ఇల్లాలు : రేపు వాడు పాలుతీసుకురాడు. పిల్లలకేం పొయ్యా వాలో ఆలోచించావా ? పసికూనకు పాలేంపోయాలి ? అసలే రోగిష్టులు ! పాలుకూడా లేకుంటే ఒళ్ళేం రావాలి నువ్వూ నేనైతే సరే. నోరులేని పిల్లల్ని సత్యం సత్యమని పస్తులు మాడ్చి చంపుతానంటావా ?

గోపి : వదినా! బుద్ధి గడ్డితింది !

ఇల్లాలు : కాదు. నీకు పిచ్చెత్తూంది !

గోపి : (ఏడుస్తూ) వదినా !

ఇల్లాలు : ఎందుకునాయనా ఏడుస్తావు? ఊరుకో.

గోపి : (పరువులో ముఖందాచుకొని) చచ్చిపోతే—

ఇల్లాలు : సరేలే. చచ్చిపోతే! చచ్చిపోతే! మంచిపాటయింది అన్నా తమ్ములకు.

గోపి : రేపు పిల్లలకు పాలులేవు. నీకు మందు తీసిచ్చే గతి లేదు. ఒక్కపూట మంచి తిండిలేదు. అప్పులూ – రోగాలూ – చచ్చిపోతే – (బయట వురుములు, మెరుపులు)

ఇల్లాలు : ఊరుకో-వూ ! నువ్వలా ఏడుస్తుంటే నాకు మతిపోతుంది.

గోపి : చచ్చే రోజొచ్చినా తీసుకొస్తావా యీ అప్పులు ? ఒక్కరోజైనా [illegible] ఎక్కడికి తామా ? లేదోదినా; లేదు. [illegible] ..

ఇల్లాలు : పెట్టిస్తే తీసుకొంటాడా ?

గోపి : చస్తే తీసుతుంది.

ఇల్లాలు : (వస్తే జలదరించి) వర్షం వస్తాంది.

గోపి : పాపాయి — మూడోదినా, పాపం ఒంటరిగా పడు కున్నాడు? [illegible] పురుములకి — వెళ్ళి తీసుకురా నేనొస్తున్నాను తీసుకొస్తా. (ఇద్దరూ వెళ్లారు)
(గాలి, వర్షం జల్లూ, ఇంట్లోకి కొడ్తాంది; ఒక్కక్షణం)

గోపి : (వచ్చి) [illegible] జల్లుకొట్టడం లేదులే, వర్షం వెలవని పిల్లల్ని తీసుకొస్తున్నాను.

గోపి : (పైకిచూచి) ఈ కొంపకు కారడం కూడా !
ఇల్లాలు : (ఒకపాత్ర తీసుకొచ్చి కురుస్తున్న చోట పెట్టింది)
గోపి : ఆ తలుపులు వేసి రాదినా; జల్లుకొడ్తాంది.
ఇల్లాలు : (తలుపులు వేసింది)

గోపి : రాత్రికి మనవాళ్ళ కుక్కలుచావు. ఆ కసాయివాడికేం! వనాలా కూడా ఖాళీ చేసుమంటాడు (కూలబడి కప్పుకేసి చూస్తున్నాడు. [illegible] చప్పుడు. సీత తలుపు తీసింది. రంగనాథం తడిసి ప్రవేశించాడు)

ఇల్లాలు : అబ్బ! ముద్దగా తడిసిపోయారే - వర్షంతోసేంత
    వాకూ కాస్త ఆగిరారాదూ? (టవలిచ్చి) తుడుచుకోండి.
    (పంచ వెతుకుతూంది. రంగనాధం. గోడకు నిలబడ్డాడు.
    గోపీ లేచాడు. రంగనాధం రెండడుగులు వేశాడు. అడు
    గులు తడబడ్డాయి. గోపీ గమనించాడు.)

గోపి : ఏమిటన్నయ్యా ? ఏంటి అలాగున్నావు ?

ఇల్లాలు : జ్వరం వచ్చిందా ?

గోపి : ఏమన్నయ్యా - పలకవేం ! ఏమిటది ?

రంగ : ఏమీ లేదు. వూరికే.

ఇల్లాలు : వేరేబట్టలు వేసుకోండి. పూర్తిగా తడిసిపోయారు.

రంగ : నేను తడిస్తే మీకేం ? (కోటులోపలి జేబు చూచు
    కొని) అవి తడిసిపోలేదు భద్రంగానే ఉన్నాయి. భద్రం
    గానే తెచ్చాను.

గోపి : ఏమిటవి ?

రంగ : (తడబడుతూ ద్వారంకేసి వెళ్ళి) రా తీసుకురా !
    లోపలికి తీసుకురా . అవి తడవలేదుగా ?

(ఒక కుర్రాడు బట్టలమూట తెచ్చి లోపలపెట్టివెళ్ళాడు

గోపి : ఎవరి కివన్నీ ?

రంగ : మీకే !

గోపి : కొన్నావా ?

రంగ : ....

గోపి : వదినా ! నీకు కావలసినన్ని చీరలు, పిల్లలకు చొక్కా-గుడ్డలుకూడా.

ఇల్లాలు : (సంతోషంగా వాటిని చూస్తూ) చాలా కొన్నావే– అందుకే యీరోజు నష్టం దంచేస్తోంది !

గోపి : అన్నచేసిన పప్పుభోజనం కాదుకదన్నయ్యా !

రంగ : హుం–అప్పు...అప్పుకాదు. అంతకన్నా ఘోరం – అయిపోయింది – అదికాస్తా అయిపోయింది. ఇక నేనూ అందరిలాగే తలవంచుకొని నడవాల్సిందే ! ఇక నేనూ ఆ శెట్టిగార్లకు సలాములు కొట్టాల్సిందే. ఇక నేనూ న్యాయాన్ని పెట్టెలోపెట్టి తాళం వెయ్యాల్సిందే – ఇక నేనూ పైసాపాటకు ఆడాల్సిందే. అయిపోయింది. (క్రుంగిపోయాడు)

ఇల్లాలు : ఏమిటండీ అది ?

గోపి : అన్నయ్యా ! అన్నయ్యా ! !

రంగ : కడుపుమాడి చస్తున్నా నైతికబలంతో ప్రాణాలు నిలుపుకొని బ్రతికాను. ఇక బ్రతకలేను. చావాలేను. కాదు – బ్రతికీ చచ్చినట్టే.

గోపి : అన్నయ్యా ! ఏంజరిగింది ?

రంగ : గడ్డితిన్నానోయ్, గడ్డి ! ఇదిగో. (జేబులో డబ్బు వాళ్ళమీద విసరి) సంతోషించండి. హాయిగా వుండండి. పెళ్ళిళ్లు చేసుకుంటారో, కట్నాలిస్తారో – చదువుకుంటారో–

ఏం చేస్తానో తోచుంది. నాపీతిని అమ్ముకున్నా నేను గడించ గలిగిం దంతే. పోయింది. లంచం! నీతిని అమ్మి తెచ్చిన విద్యం!!

గోపి : అన్నయ్యా (కాళ్ళమీద పడి) అన్నయ్యా! వస్తుంటాం - వస్తాం - చిరిగిన పేలికలతో బ్రతుకుతాం - నువ్వు... ను ద్వేష నేరస్థుణ్ణి చేశావన్నయ్యా! మాకు సంతోషమని చేశావా? నీ అంతరాత్మను చంపితే మా కానంద మను కున్నావా? అన్నయ్యా!

రంగ : ఇది మీ తప్పు కాదు...నా తప్పు కాదు, వ్రాకో, అయిపోయింది ఒక్క విషబిందువు రక్తంలో ప్రవేశించింది. ఇక ఏడ్చి ఏంలాభం?...వ్రాకో!

గోపి : వద్దన్నయ్యా! ఈ సొమ్ము మన కొద్దు. ఇచ్చేస్తా. నే వెళ్ళి ఇచ్చిస్తేస్తా. చెప్పన్నయ్యా! (డబ్బులమూట తీసు కున్నాడు.)

రంగ : గోపి...ఆగు.

గోపి : ఎవరిదో చెప్పన్నయ్యా - నామీద ఒట్టు. చెప్పు. ఈ బట్ట లెవరివి?

రంగ : దయాళ్ సేట్‌వి?

గోపి : ఈ డబ్బు?

రంగ : అదింక తెప్పిప్పలేం. మన చెయ్యి మించిపోయింది.

గోపి : ఏం?

రంగ : అవొచ్చినవారి మన కగమ్మగోదం

గోపి : ఓ..అయితే – అయితే– (నోట్లుగుడ్డలమూట తీసుకొని పోతున్నాడు)

రంగ : గోపీ ! గోపీ !

(తలుపు తెరచేప్పటికి జల్లు జివ్వుమని కొట్టింది. ఆగాడు. ప్రకృతి ఆకుటుంబ నైతిక పతనానికి నాందిపడింది)

2 వ రంగము.

మరుసటి రోజు

(అంతా మును పటి రంగమే)

[సీత ఏదో ఇంటిపని చూచుకొంటుంది. గోపి రెండు బరువైన సంచులు తెచ్చి క్రిందపెట్టి, మంచంవాల్చి కూర్చొని]

గోపి : వదినా !

ఇల్లాలు : అవన్నీ ఏమిటి ?

గోపి : చెప్తాగా ఆగేసరేగాని వదినా ! నువ్వేదో శాస్త్రకారం బాగా చదివావు కదూ !

ఇల్లాలు సరే; నా చదువు చట్టుబండలైందిలే !

గోపి : అనుకున్నాను భూమి చేరినట్లుగా తెలుస్తూంది ! చెప్పమాద్దాం ?

ఇల్లాలు : భూమి సూర్యుని చుట్టూ తిరుగుతూం దంటారు.

గోపి : పట్టిఅబద్ధం. పచ్చి అబద్ధం వాదినా !

ఇల్లాలు : అదేమో నాయనా : నాకేం తెలుసు ? ఎవరు చూచొచ్చారు; నిజం ?

గోపి : నేను చూచాను. భూమి అంటే ఈ ప్రపంచం సూర్యుడిచుట్టూ తిరిగటం లేదు.

ఇల్లాలు : మరి దేని చుట్టూ తిరుగుతోంది !

గోపి : పైసాచుట్టూ తిరుగుతూంది. తెలిసిందా ? కనుక ఆ పైసా మన చేతుల్లో వుంటే ఈభూమి, అంటే యీ ప్రపంచం, అంటే యీ ప్రపంచలోవున్న మనుష్యులూ, మృగాలు. వస్తువులూ, అన్నీ మనచుట్టూ తిరుగుతాయి. ఇదీ సిసలైన కల్తీ లేని సత్యం.

ఇల్లాలు : చాలా కష్టపడే కనిపెట్టావు సత్యాన్ని.

గోపి : కనిపెట్టడం వేరు. ప్రయోగించటం వేరు. ఈరోజు నుంచే నేను యీ పరమ సత్యాన్ని అమలులో పెట్టి ఆచరించబోతున్నా.

ఇల్లాలు : మంచిదే.

గోపి – మంచిదే అంటే లాభం లేదు. అందుకు నీసహాయం చాలా అవసరం.

ఇల్లాలు : బాగుంది, నన్నేం చెయ్యమన్నావు !

గోపి : నీవు ఇల్లు కదలక్కర్లేదు. వేశానుగా పెద్ద ప్లాను.

ఎక్స్. పి. ఓ.

ఇల్లాలు : ఏమిటో చెప్పరాదూ !

గోపి : అది తరువాత చెప్తాలే. ముందు ఈ మినపప్పు సంచి జేనేమో చూడు.

ఇల్లాలు : ఇంత మినపప్పు ఏంచేసుకోను? పప్పు లేదంటే ఎప్పుడైనా యింత మినపప్పు తెచ్చి వేస్తారా గోపి ?

గోపి : అదంతా యెందుకు ? బాగుందా ? మంచిదేనా ? చెప్పు.

ఇల్లాలు : బాగుంది. ఆ సంచిలో ఏంటి ?

గోపి : తొందరపడితే ఎలా ?... ఇదిగో చూడు. (అని సంచి కుమ్మరించగా పండ్లపొడి పొట్లాలూ చిల్లర నాణాలున్నూ ఉన్నాయి)

ఇల్లాలు : ఆ పొట్లాలేంటి ?

గోపి : పండ్లపొడి పొట్లాలు.

ఇల్లాలు : అయ్యో రామా ! ఇదేమిటి గోపి ? నీ కేమన్నా పిచ్చెత్తుతూందా? అడబ్బులేసుకెళ్ళి యీ పండ్లపొడిపొట్లాలు మినపప్పు పట్టుకొచ్చావే - ఏం చేసుకోను డబ్బు లేకపోతే ఎలా చెప్పు. ఏమిటీపని ! మీ అన్నయ్య అడబ్బు ఒక్కపైసా తీసుకురావడానికెంత బాధపడుతున్నారో నువ్వు చూస్తూనే వున్నావుగా! మీ అన్నయ్య చూస్తే...

గోపి : కోప్పడతాడు, తంతాడు ! అంతేనా ?

ఇల్లాలు : అయినా యిదేం కాని పని; కాలేజీ జీతమన్నా కట్టకుండా !

గోపి : అంతకన్నా మంచిపనే చేశానే దీనా.

ఇల్లాలు : ఏమిటో నీ విపరీతపు చేష్టలూ నీవూనూ, మీ అన్నయ్యగారొస్తే నిన్నూ నన్నూ బతకనివ్వరు బాబూ. వెళ్ళు నా మాటవిను. అవి ఇచ్చి తెప్పిచ్చేస్తా. ఎందుకనవసరంగా ఆయనచేత మాట అనిపించుకుంటావ్. ఆయనకు వాళ్ళు తెలియని కోపం వస్తుంది. వెళ్ళు బాబూ! వెళ్ళు.

గోపి : ఎందుకో దీనా అలా గాభరా పడతావ్ ? నువ్వేమీ భయపడకు. నే నున్నానుగా అన్నయ్యకు అంతా నచ్చ జెపుతా.

ఇల్లాలు : నచ్చచెప్పటంమాట దేవుడెరుగు కాని, చచ్చేట్టు దెబ్బలు తింటావు. (బైట కారుహారన్ శబ్దం, "గోపీ" అని కేక.)

గోపి : ఆఁ – వస్తున్నారా !

ఇల్లాలు : ఎవరది ?

గోపి : రాత్రినన్ను కొట్టాడే ఆ పత్రాడు.

ఇల్లాలు : మళ్ళీ ఏముఖంపెట్టుకొచ్చాడు ఇక్కడికి ?

గోపి : రాత్రి తాగివున్నాడులే వాడినా ?

ఇల్లాలు : తాగాడూ! అంత చిన్న కుర్రాడే ?

గోపి : తాగుడుకు చిన్నా పెద్దా ఏంటి ?

ఇల్లాలు : తాగుడు తీసేశారన్నారుగా !

గోపి : పబ్లిగ్గా. బ్లాక్ మార్కెట్టులో బాగా దొరుకుతూంది.

ఇల్లాలు : దానికీ బ్లాక్ మార్కెట్టే !

గోపి : ఈ రోజుల్లో మరి గాలి పాత్రల్లోకూడా బ్లాకుమార్కెట్టుంది.

ఇల్లాలు : అయినా ఆ రాగుబోతుతో నీకేం చెప్పు.

గోపి : తాగితే ఏం వదినా? లేప్పు?

ఇల్లాలు : బాగుంది [illegible] అన్నయ్యతో అనుయా మాట.

గోపి : పిచ్చి వదినా! వాడికి డబ్బుంది తాగుతాడు. మనదేం పోయింది? మతిలేక తాగుడు తీసేశారు గానీ - నేనైతే ప్రతి లక్షాధికారికీ [illegible]తకోటా ఏర్పరచి తప్పక తాగాలని రూల్ పెట్టే వాణ్ణి.

ఇల్లాలు: చాలా [illegible] నీవు తాగవు[illegible]దా?

గోపి : అదికా [illegible] [illegible] కనుక తాగకపోతే ఆడబ్బు ఖర్చు [illegible] [illegible] లక్షలు లక్షలు యినప్పెట్టెల్లో మూలుగుతూంటూ [illegible], యింకొకళ్ళ కంటబడకుండా. అసలీ డబ్బు కలాళ్ళని [illegible] తాగించాలి. అప్పటికన్నా వాళ్ళ డబ్బు [illegible] [illegible]స్తుందేమో. (మరల కారుహారన్) ఆ. వస్తున్నను [illegible]. ఇదిగో వదినా నే నిప్పుడే వస్తాగాని ఆ పప్పుంతో అప్పడాలు చేసిపెట్టు.

ఇల్లాలు : అప్పడాలా ?

గోపి : ఆఁ.

ఇల్లాలు : ఎందుకూ?

గోపి : కావాలి. రేపు సాయంత్రానికల్లా కనీసం రెండువేల అప్పడాలు కావాలి,

ఇల్లాలు : రెండువేల అప్పడాలే.

గోపి : అవును. వుందిగా స్థాను. చెప్తా. (అంటూ వెళ్ళాడు)

ఇల్లాలు : (అలా మంచంమీద వేసి వేసుకొని ఒకక్షణం ఆగి, తరువాత పిండప్పాకీపొట్లాలు సంచిలో వేస్తుండగా రంగ నాథం చటుక్కున వచ్చి కొట్టుకేసి మంచంమీద విసిరివేసి)

రంగ : ఏమిటవి ?

ఇల్లాలు : (జంకుతూ) ఏమీలేదు.

రంగ : ఏమీ లేదంటావేం? నాకళ్లు పోయాయా!

ఇల్లాలు : ఎందుకండీ అట్లా కోప్పడుతారు ? ఈమాత్రానికే కళ్లు పోవాలా ?

రంగ : మరి ఏమీ లేదంటావేం?

ఇల్లాలు : ఇంటికిరావడం రావడం యిట్లా మండిపడుతూ వస్తారు. అదేం నాకర్మో !

రంగ : నీకర్మ కాదు. నా తలరాత.

ఇల్లాలు : పోనీ మీకు హాయిగావుంటే ఆ ఆఫీసులోనే వుండిపో రాదూ!

రంగ : ఆఫీసులోనన్నా నన్ను హాయిగావుండనిస్తారు - మీరు! విధవమూక ! నాకు దాపరించారు. చాలుర్రా దేవుడా

ఈ సంసారం. "జై సీతారాం" అని నెత్తిన గుడ్డవేసుక పోతే బాగుండును.

ఇల్లాలు : అంతకష్టం ఏమొచ్చిందండీ యిప్పుడు ? నేనేగా మీకు శని. పోనీండి. నేను చస్తాను మీరన్నా హాయిగా వుండండి.

రంగ : మీకందరికన్నా ముందు నే నే చ చ్చే ట ట్లు న్నా. లేకుంటే పాలమనిషి యింటికివస్తే జవాబు చెప్పేసంపే యోగ్యతలా ? ఆఫీసుకు తయము తారూ ? నేనేమన్నా వుద్యోగం చేయాలనా ! నలుగురిలో తలయెత్తుకొని తిరగా లని మీకు వుందా అని. పోతే పోతాడనేగా ? దరిద్రపు ముండ !

ఇల్లాలు : దాన్నెవరు తరిమారండీ ఆఫీసుకి ? నిన్న రాత్రి మీరు వెళ్లిన వెంటనే వచ్చింది. ఉదయం పాలు కూడా తీసుకురాలేదు. వచ్చివుంటే డబ్బు యిచ్చేసేవాళ్ళం.

రంగ : పోనీ సవ్యంగా జవాబు చెప్పారూ దానికి ? వచ్చే లోపుగా యిస్తామన్నారటగాఅప్పంతా ! ఇంట్లో కూర్చొని తిని, మదం పట్టిన మాటలేగా ఇవి (విసురుగా నడిచాడు. కాలికి సంచి తగిలి పప్పు క్రింద పోయింది) వెధవ కొంప ! కాలి కన్నీ అడ్డాలే; ఛీ. ఛీ. క్షణం సంతోషం లేదుగా యీబతుకిక్క (పప్పుచూచి) ఈ పప్పెక్కడిది !

ఇల్లాలు : కొన్నా కే.

రంగ : ఇంత పప్పుకొన్నారూ !

ఇల్లాలు : ఆఁ !

రంగ : మీ కేమన్నా మతివుందా ? ఇవేంటి (పొట్లాలు తీసి చూచి) ఈ పండ్లపొడి పొట్లాలెందుకు ?

ఇల్లాలు : ఎందుకో మీ తమ్ముడు కొని తెచ్చాడు.

రంగ : నేను నానాగడ్డి తిని తీసుకొచ్చివేస్తే మీరిలా తగ లేస్తారేమిటే! ఈమినపప్పు, పండ్లపొడిపొట్లాలు వాడు కొని తేవడమేంటి! నువ్వు దాన్ని తీసి వుంచడమేంటే? మీకు నన్ను బతక నివ్వదలచుకున్నారా లేదా? చెప్పండి ఆ మాటకాస్తా, ఏ నుయ్యో గొయ్యో చూచుకొంటా.

ఇల్లాలు : ఎందుకండీ అంత అఘాయిత్యం ?

రంగ : అఘాయిత్యమంటావు నువ్వు (జ్యోతి, కొట్ట బోయీ డు కాని ఆగాడు.) దరిద్రపు మూక..., నా కర్మం కాలి నాకే దాపురించాలి. (ఇల్లాలికి కళ్లనీళ్లు తిరిగాయి. పైటతో తుడుచుకుంది.) ఈ దొంగా రెక్కడికి దయచేశారు ?

ఇల్లాలు : ఏమో ఎవరితోనో స్నేహితులతో వెళ్ళాడు.

రంగ : ఆ ఎక్రటి కుర్రాడేనా ?

ఇల్లాలు : ఆఁ.

రంగ : కార్లోవచ్చాడా ?

ఇల్లాలు : ఆఁ.

రంగ : ఆ తాగుబోతు వెధవతో పీడికి స్నేహం. పీడేమో చదివి వృద్ధ్హిస్తాడని సాచావు నేను చస్తున్నా.
("రంగనాథం" అని పైట కేక)

రంగ : (విసురుగా) ఎవరూ ?

డాక్టరు : (వచ్చి) నేనురా! ఏమిట్రా అన్నదమ్ములిద్దరూ యీ రోజు మహా టెంపోలో వున్నారు?

రంగ : మావా డగుపించాడా నీకు ?

డాక్టరు : ఆ. చాలాసేపయిందిలే కనుపించి. అదేమిట్రా వాడిచేత ఏదో వ్యాపారం పెట్టించినట్లుంది నువ్వు?

రంగ : ఏం వ్యాపారం ?

డాక్టరు : బస్సు స్టాండ్‌ల దగ్గర పండ్లపాడి పొట్లా లమ్ము తున్నాడే.

రంగ : మావాడే ? గోపీ ?

డాక్టరు : అవున్నా.

రంగ : నువ్వు సరిగ్గా చూచావా ?

డాక్టరు : చూడ్డమేంటి ! మాట్లాడితే.

రంగ : నీకు బుద్ధిలేదురా !

డాక్టరు : అయిందీ ! నన్నేఅన్నావు ఆమాట ?

రంగ : మరి మాట్లాడానంటా వేం; ఎముకలు విరగదన్నక.

డాక్టరు : ఎవర్ని ? వాడినే !

రంగ : ఏం ?

డాక్టరు : ఎందుకొచ్చింది లే చాడిజోలికి కెళ్ళడం! మందలించే వాణ్ణే కాని ... నువ్వే ఆ వ్యాపారం పెట్టించావేమో ననుకున్నా.

రంగ : ఊఁ, అనుకున్నావ్ ? అవున్రా అవును. మేమంటే అంత తేలికై పోయాం నీకు.

డాక్టరు : నేనేమన్నానని ?

రంగ : ఎంత వెధవబతుకు బతుకుతున్నా బస్ట్టాండులవద్ద పళ్ళపొడి పొట్లాలమ్మేగతి పట్టలేదులే; నీదయవల్ల.

డాక్టరు : పూర్ ఫెలో– తమాషాగా అన్నదాన్ని నువ్వింత సీరియస్‌గా తీసుకొంటావనుకోలేదురా !

రంగ : తమాషాకేముంది, యదార్థం అంతే ! ఏడబ్బుగల వాడో కట్టెలు మోసుకొస్తే "సింప్లిసిటీ" అంటారు. అదే మాబోటివాళ్ళయితే గతిలేకంటారు. అంతేగా ?

డాక్టరు : సత్యం చెప్పావ్. నువ్వలా ఫీలవుతావో లేదో చూద్దామనే అన్నా నాముక్క; మనకెంత చెడ్డా కొంత "ప్రిస్టేజి"టూ వచ్చింది. నీ "క్లాసు" క్లాసుక్కలేచూశారను కో అప్పుడు నీ "ప్రిస్టేజి" కావాలి! అది కాస్తూలో చించి ఆ గోపీని మందలించమని చెప్పడానికే వచ్చా. వేరే విధంగా అనుకుంటావా ?

రంగ : ఎబ్బే !

డాక్టరు : మరి నేవస్తా! (వెళ్ళాడు)

గోపి : (ఎదురుగా వచ్చాడు. చేతిలో ఒక ప్యాకెట్టుంది.)

డాక్టరు : ఏం గోపీ! పల్లెపాడి వ్యాపారంలో ఏమాత్రం లాభం?

గోపి : ఆఁ – నేనూ ఒక పదివేలు గడించిన రోజు అందరూ "భే"షంటారు లెండి, డాక్టరుగారూ!

డాక్టరు : రైట్, రైట్! (వెళ్ళాడు)

రంగ : (మౌనంగా కూర్చున్నాడు సమాధానం వింటూ).

గోపి : (ప్యాకెట్టులా పెట్టి, చొక్కా విప్పుతున్నాడు)

రంగ : ఎక్కడికి వెళ్ళావురా?

గోపి : ఎక్కడికీ లేదు.

రంగ : ఎక్కడికీ లేవంటే – యిక్కడే వున్నావా? నాకళ్ళేం పోయాయా?

గోపి : ఓ స్నేహితుడితో అట్లా వెళ్ళి వచ్చానన్నయ్యా.

రంగ : ఎవ రాస్నేహితుడు?

గోపి : నీకు తెలియదన్నయ్యా.

రంగ : నా కందరూ తెలుసు చెప్పవోయ్.

గోపి : శేఖ రని......

రంగ : ఆ తాగుబోతు వెధవేనా?

గోపి : (ఏమి చెప్పాలో తోచక చివరికి) అవును.

రంగ : అవునంటావ్రా సిగ్గు లేకుండా.

గోపి : వాడు తాగితే నాకు సిగ్గు లేకపోవటమేమిటి ?

రంగ : కాక మరేంటి ? వాడి వెనకాల నువ్వెందుకు వెళ్ళా వురా ? బుడ్డీ లందివ్వటానికా? ఎవరినైనా తార్చడానికా?

గోపి : నేనాపనులు చేయలే దింతవరకు. కాని ఆపనులు చేస్తూన్న "పోకాల్లు" పెద్దవాళ్లందరూ నవనాగరిక సంఘంలో గౌరవనీయులుగానే వున్నారు.

రంగ: (తన్నెంతదూరం వెళ్లి, ఆగి) కాలేజీజీతం కట్టావ్ ?

గోపి : లేదు.

రంగ : ఇంటిఅద్దె ఇచ్చావురా ?

గోపి : లేదు.

రంగ : నేనెప్పుడు నీకు డబ్బిచ్చిందీ ?

గోపి : రాత్రి.

రంగ : ఎందుకిచ్చానోయ్ ?

గోపి : ఆ రెండుపనులకు.

రంగ : మరెందుకు చేయలేదు?

గోపి : మనమంచికే !

రంగ : ఓహో ! మనమంచికే చేశావన్నమాట. మమ్మ ల్నందర్నీ వుద్ధరించాలని చేశావు.

గోపి : వీలయితే – అనుకూలిస్తే – వృద్ధిరిద్దామనే.

రంగ : ఊం హుం–! అంత పెద్దవాడివయ్యావు ? ఇంకేం ? ఈనాటికి నాకు ఎదుటకు మాట బదులు చెప్పేవాడి వయ్యావు. సరే !

గోపి : నాతప్పేమీ లేదు. గనుక చెప్తున్నా.

రంగ : ముయ్ నోరు ! ఇంకా మాట్లాడుతున్నాడు. తప్పేమీ లేదట. లేదూ ! మా బతుకులు కాస్తా నడివీధులో వేస్తూ !

గోపి : నే నేంచేశాను !

రంగ : ఏంజేశావు? బస్ స్టాండుల్లో పళ్ళపొడిపొట్లాలమ్మలేదూ !

గోపి : అవును.

రంగ : అవును ! ఇంకా జబాబు చెప్తావూ! సిగ్గులా ? మర్యాదలా ? ఛీ ! వెధవబ్రతుకు ! ఇంటింటికి అడుక్కు-తిన లేకపోయావు ?

గోపి : నేను చేసిందంత నీచమైనపని అని నాకు తెలియదు.

రంగ : తెలియదూ ? జబాబు చెప్పటానికి తెలుసా ? అసలు కాలేజీ జీతం ఎందుకు కట్టలేదోయ్ ?

గోపి : నా కిష్టంలేదు.

రంగ : ఏమిటిష్టంలేదు !

గోపి : ఆ కాలేజీ చదువు.

రంగ : అది చేరకముందే ఏడవలేకపోయావు ?

గోపి : అప్పుడు తెలియదు.

రంగ : ఇప్పుడు తెలిసిందా అంతకన్నా వళ్ళుపాడి అమ్ముటమే మంచిదని ?

గోపి : అవును.

రంగ : ఆఁ! "రాస్కెల్" (పటపట చెంపలు వాళ్ళు తెలియకుండా కొట్టాడు) మాటకుమాట చెప్తావు? (మళ్ళా ఒక దెబ్బ)

ఇల్లాలు : అయ్యో ! అయ్యో ! ఏమిటండీ పిల్లవాణ్ణలా కొడుతున్నారు? వూరుకోండీ (అడ్డువచ్చింది)

రం : (తమొహు విదిలించి) నువ్వే ఇంతకూ కారణం ?

ముస : ఒరే రంగా ! ఒరే గోపీ ! — ఏమిటిరా — ఏమిటిరా అది ?

ఇల్లాలు : మరీ అంత ఒళ్ళు తెలియని కోపమైతే ఎలాచెప్పండి ?

రంగ : మాట్లాడావంటే నీకూ పళ్ళూడతాయి !

ముస : ఏమిటిరా అది ? ఎందుకురా ఆ అమ్మాయిమీద అట్లా అరుస్తావు. ఏమొచ్చిందిరా (అంటూవచ్చాడు)

గోపి : (నాన్నను పట్టుకొని) ఏంలేదు నాన్నా — నువ్వెళ్ళి పడుకో.

ముస : ఎందుకురా వాడట్లా అరుస్తున్నాడు ?

రంగ : చావాలేక — బతకాలేక.

ఇల్లాలు : అయ్యో ! భగవంతుడా ! ఇదేంటి తండ్రీ, అన్నీ అగచాట్లు మానెత్తినే వేస్తున్నావు !

ముస: అంత కష్టం ఏమొచ్చిందిరా యిప్పుడు? ఆ యిల్లాల్నెం దుకు అట్లా ఏడిపిస్తావ్ ?

రంగ : చస్తే ఏడుస్తారో – ఏడవరో అని.

గోపి : అన్నయ్యా! నాన్నతో ఎందు కట్టాంటి మాటలు ? నువ్వెళ్ళి పడుకో నాన్నా–ఏమీలేదు. అన్నయ్య కొంచెం కోపంగా వున్నా డంతే.

ముస : కొట్టాడా ?

గోపి : కొడితే కొట్టాడు; అన్నయ్యేగా! నువ్వెళ్ళి పడుకో.

ముస : ఏమిట్రా రంగా యిది? వాణ్ణట్టా రోజుకొకసారన్నా చావబాదేస్తుంటా వెందుకురా? వాణ్ణి వాడి మేనమామ–ఇంటికైనా పంపించక పోయావా నీకంత కష్టంగా వుంటే.

రంగ : నేను కొట్టిందొకటే కనుపిస్తుంది. వాడేంచేశాడో అడుగు.

ముస : ఏంచేశాడ్రా?

రంగ : ఏంచేయాల ? బజార్లో బస్స్టాండుదగ్గర పళ్ళపొడి పొట్లాలు అమ్ముతున్నాడు, సిగ్గులేకపోతే సరి !

ముస : అవునా గోపీ ?

గోపి : అవున్నాన్నా.

ముస : నీకు రానురాను యివేం పాడుబుద్ధులు పుడుతున్నా య్రా ?

గోపి : పాడుబుద్ధులు కావునాన్నా—నాలుగు కాసులు గడించే బుద్ధులు.

ముస : ఏడ్చినట్టేవుంది. మనవంశంఏమిటి—మన తాహతేమిటి! చెడపుట్టావుకదరా! నీ కిదేం కర్మరా? వాడేదో చాకిరీచేసి వాడగచాట్లువాడుపడి తెచ్చివేస్తుంటే తిని చదువుకోటానికి నీ కేంరా? నేను బతికుండగానే యిదెక్కడి అప్రతిష్ఠరా?

గోపి : సరేలేనాన్నా ఇక చెయ్యనులే. నువ్వెళ్ళి పడుకో.

ముస : వాణ్ణిడిపించకురా! ఆఫీసునుంచి ఏ అర్ధరాత్రికోవస్తా డసలు. వాణ్ణికాస్త సుఖంగా వుండనీరా, ఆ నాలుగుఘడి యలూ నామాటవినరా!

గోపి : అలాగే లే నాన్నా—నువ్వెళ్ళి పడుకో (తీసుకెళ్ళాడు)
రంగ : (చూస్తూ నిలబడి మంచంమీద కూలబడి ముఖం కప్పుకొన్నాడు)

ఇల్లాలు : (ఏమీతోచక దుఃఖాన్నాపుకొంటూంది)
గోపి : (వచ్చి) అన్నయ్య భోంచేశాడా వదినా ?
ఇల్లాలు : (లేదని తలవూపి చెప్పింది)
గోపి : లే అన్నయ్యా! భోంచేద్దువుగాని.
రంగ : ....
గోపి : మరచా—యిదిగో వదినా! నీకు టానిక్. (పాంటుజేబులో నుంచి తీసిచ్చాడు)
రంగ : (తలెత్తి చూచాడు)

గోపి : వదినా ? నీకు చీరకూడా తెచ్చా (పొట్లాం విప్పి ఇచ్చాడు)

ఇల్లాలు : నాకెందుకు బాబూ - పిల్లలకు నాలుగు చొక్కా-గుడ్డలు తీసుకరాలేకపోయావు; చలికి వణికిపోతున్నారు.

గోపి : నీకు చాలాచీరలున్నాయా ? ఆ ఒక్క-చీరతో ఎన్నాళ్లు గడుపుతావు. పిల్లలకు రేవు తెద్దాంలే.

ఇల్లాలు : ఊఁ నే నెట్లాగో గడుపుకుంటా - పిల్లలు...

గోపి : పిల్లలు ఏడుస్తున్నారు. చూడొదినా !

ఇల్లాలు : ఊఁ (వెళ్ళింది)

గోపీ : (అన్నయ్యను తాపీగా చూచి) భోజనానికి లేఅన్నయ్యా!

రంగ : ....

గోపి : నేచేసింది తప్పే, అనవసరంగా వదిన్ని బాధ పెడ్తున్నాం. ఉదయం ... తిన్నది.

రంగ : నీకు నిజంగా చదవాలని లేదేంరా ?

గోపి : ఇప్పుడు మళ్ళా ఎందుకా గొడవ ? భోంచేసి మరీ మాట్లాడుకుందాం.

రంగ : పర్వాలేదులే నిజంచెప్పు.

గోపి : చదవాలని లేకపోవడం కాదన్నయ్యా ? ఎలా చదవమంటావు చెప్పు నిన్ను యిన్ని అగచాట్లు పెడుతూ ? ఎందుకు చెప్పు యీ చదువు. నాకు మతిపోతుందన్నయ్యా ! నా ఉద్దేశ్యం ఒకటే అన్నయ్యా ! చదివి విజ్ఞానసంగతించ

డం మానవుడైనవాడికి అవసరమే. కాని, అంతకన్నా బ్రతకడం ముఖ్యం. సంసారం నానాటికీసరకమై పోతూంది. ఏ వ్యాపారమన్నా చేసి నాలుకాసులు తెచ్చి వేస్తే యీ సంసారాన్ని కాస్త సుఖంగా లాగ్గలమేమోననే నా ఆశ, అంతకన్న వేరేం లేదు.

రంగ : అలాగని పళ్ళపొడి పొట్లాలమ్మే ఖర్మేంటిరా మనకు!

గోపి : అందులో తప్పేంటన్నయ్యా! పెట్టుబడికి డబ్బేవుంటే గౌరవమనుకునే పెద్ద వ్యాపారమే చేసేవాణ్ణి. ఈ యమ యాతనకంటే యింటింటికీ తిరిగి కెళ్ళి అప్పడాలమ్మడం మేలని పిస్తుందన్నయ్యా! నా బాధ నువ్వు గ్రహిస్తావనుకుంటా.

రంగ : ఆః –

గోపి : మనం పస్తులున్నా పడివుండాలిగాని యిలాంటి పనులు మాత్రం చేయకూడదు. అంతేనా అన్నయ్యా! ఇదేగా మన ప్రెస్టేజీ! పిల్లలా రోగాలతో కుళ్ళిపోతూండొచ్చు. వాళ్ళకు రెండుచొక్కాలన్నా లేక పోవచ్చు. అప్పుల వాళ్ళు నానాబూతులు తిట్టొచ్చు. ఈ ముసుక్కాలువ కంపులో – ఈ కొంపెడ్‌లో బతకొచ్చు. జీవితంలో సుఖమనేది ఏకోశానా లేకపోవచ్చు – ఇలా చింతతో తిండిలేక విశ్రాంతిలేక పనిచేసి, చివికిచావొచ్చు. నీతిని అమ్ముకోవచ్చు.

రంగ : గోపీ!

ఇల్లాలు : (వస్తూంది)

గోపి : కూలివాళ్లు మనకంటేనయం. వాళ్లు నలుగురుంటే నలుగురూ పనిచేస్తారు, తెస్తారు, తింటారు, లేదా పస్తుం టారు. మన మలా కాదు; ఒక్కడు సంపాయించాలి. ఇంవరం బతచాలి. ఆడది యిల్లువదలిపెట్టకూడదు. ఇంటి పనితప్ప వేరింకేం చెయ్యకూడదు. తెల్లచొక్కా లెయ్యాలి. మంచిచీరెలు కట్టాలి. ఆ డబ్బుగలవాళ్ళతో మనుష్యుల మనిపించుకోవాలి. అంతేనా?

రంగ : చాల్లేవోయ్ ! (చరచరా వెళ్తున్నాడు)

గోపి : (అడ్డువెళ్ళి) నన్ను చంపుకుతిన్నట్టన్నయ్యా...భోంచేసి వెళ్లు.

రంగ ; (చేయి పైకెత్తాడు, కాని వేగంతగ్గింది. గోపీ లెంప తాకి చూచాడు)

గోపి : పెద్దగా దెబ్బతగల్లేదులే అన్నయ్యా !

రంగ : (ఆగలేక తప్పించుకొని చరచరా వెళ్ళాడు)

గోపి : అన్నయ్యా! అన్నయ్యా! (తిరిగిచూడకుండా రంగనాథం వెళ్ళాడు)

ఇల్లాలు : (కంగారుతో) ఏమిటిబాబూ అది? వెళ్లు బాబూ వెళ్లు. ఆయన్ను తీసుకురా గోపీ! నాతండ్రివికదూ! వెళ్లు. ఆయన కోపంవచ్చినా దుఃఖంవచ్చినా అంతే! వెళ్ళు బాబూ. నాకేమో భయమేస్తూంది. నా బాబువికదూ!

గోపి : ఎందుకొదినా భయం ?

ఇల్లాలు : ఈ రోజల్లా ఒక్కటే జపం చేస్తున్నారు! మాటంటే చస్తాం చస్తామని. ఈ దీంట్లో ఆయనేంచేసుకుంటారో బాబూ (అని వెక్కి-వెక్కి ఏడుస్తూంది)

గోపి: వదినా...వదినా! ఫూర్లో!అన్నయ్యేం చేసుకోడు. చచ్చిపోవడమంటే అంత సులభమా? ఫూర్లో వదినా.

ఇల్లాలు : అయ్యయ్యో! అయ్యయ్యో! (అని తల మంచంకోడుకేసి బాదుకొంటుంది)

గోపి : వదినా! వదినా ఏమిటిది? (ఏమీచేయలేక తలపట్టుకొన్నాడు)

ఇల్లాలు : (చఠ్రున లేచి వెళ్ళింది)

గోపి : (వదినా ఎక్కడికి? వాకిలిదాకావెళ్ళి, నిట్టూర్చి రెండు సార్లు టూ యిటూ తిరిగి దేవుడిపటం కనబడగా పారేసేంత విసురుగాతీసి మళ్ళీ యేం తోచిందో అక్కడే పెట్టాడు)

గుప్త : (ఇంతలో బయటనుండి) ఎవరయ్యా యింట్లో?

గోపి . మనుష్యులు.

గుప్త : ఆహా! మనుష్యులేనా ?

గోపి : ఆ. ఓటర్ల లిస్టులో పరుగెత్తుకొచ్చేటప్పుడు ఏమనుకున్నారు ?

గుప్త : ఏమోయ్, శర్మా! ఈయన ఓటు యిస్తేనేకదూ మనం గెల్చింది ?

గోపి : లేదు, లేదు! మీ జాతకాల్లో వ్రాసుంది గెల్చారు.

గుప్త : సరే. శర్మా...అడుగు. నిలబడతావేం !

శర్మ : మీ అన్నయ్య లేడూ ?

గోపి : లేడు.

శర్మ : యింటి అద్దె యిచ్చి వెళ్ళాడా !

గోపి : లేదు.

శర్మ : లేదంటే !

గోపి : లేదనే.

శర్మ : ఇచ్చి వెళ్ళలేదనా? అసల్లేదనా?

గోపి : రెండూ లేదు.

శర్మ : చూచారండీ జవాబులు ?

గోపి : జవాబులు ? ప్రశ్నేమిటన్నా ? వినాలిగాని ! సరే ! నేనడిగినవాటికి జవాబులు చెప్పండి.

శర్మ : నువ్వడిగినవాటికి మేం చెప్పడమేటి !

గుప్త : ఏం అబ్బాయ్! బలేదబాయిస్తున్నావే! ఆఁ, హాఁ! ఏమిటి నువ్వడిగేది! ఏదీ! (ఈమాటలంటూ ఒకాయన లోనికి వచ్చాడు. ఆ సన్నపాటి ద్వారంలో ఆయన అవస్థపడి రావడం చూచి గోపి పక పక నవ్వాడు.)

గుప్త : ఏమయ్యా అట్లా నవ్వుతావు ?

గోపి : ఆఁ-ఏమీలేదు, గుప్తాగారూ! మీ బ్లాక్ మార్కెట్ జ్ఞాపకంచూచి. (మరల నవ్వాడు)

గుప్త : (చాలకోపంతో) ఇదిగో...మీరు వెంటనే ఖాళీ చేయకపోతే...

గోపి : పోలీసుల్ని పిలిపిస్తారు అంతేనా ? అది సరేగాని గుప్తాగారూ! మేమీ యింట్లో చేరేటప్పుడు మీరేం చెప్పారు ?

గుప్త : ఏం చెప్పాం ? అద్దె మొదటి తారీఖున తప్పకుండా యిచ్చితీరాలన్నాం.

గోపి : అంతేనా ? ఎలక్ట్రిక్ లైట్లు వేయిస్తామనలా ?

శర్మ : ఎలెక్ట్రిక్ లైట్లా...?

గోపి : అన్నారా లేదా ! ఆన్సర్ టుది పాయింట్.

గుప్త : అన్నామయ్యా !

గోపి : కుళాయి బాగుచేయిస్తా మన్నారాలేదా ?

గుప్త : అన్నాం;

గోపి : ఆ ముదురుకాలువ మూయిస్తామన్నారా? ఈద్వారానికి కమ్ముల తలుపులు పెటిస్తామన్నారా? ఈ వాగ్దానా లన్నీ ఎన్నికల వాగ్దానాలైపోయాయేం ? (శర్మ గుప్తా లొకరి నొకరు చూచుకున్నారు.)

గోపి : పలుకరేం? ఈ కుళాయి నీళ్ళొకసారి తాగి చూడండి.

గుప్త : అది...అది కాస్సేపన్నమాట!

గోపి : అక్కడా మీరేకదయ్యా దాపురిస్తారు! పదవు లన్నీ మీవో లేకపోతే మీ బంధువులవో — మీ సానుభూతి పరులవో: ఇక ఎక్కడికెళితే ఏం లాభం?

గుప్త : ఇదిగో అబ్బాయ్! ఒక్కటే మాట చెప్తున్నా. మీ కిష్టంవుంటే వుండండి, లేదా ఖాళీ చెయ్యండి. అంతే—

గోపి : బావుంది మీకొక్కనకే యిండియా ప్రధానమంత్రి పదవిస్తే మీ పరిపాలన ఈ యింటి పరిపాలనలాగ వుండి ప్రజలందరూ ఏడిస్తే మీకిష్టముంటే వుండండి. లేకుంటే యిండియానే ఖాళీ చెయ్యండని చెప్తారా ప్రజలకు?

శర్మ : ప్రజలు!

గుప్త : ప్రజలు! ప్రజలు! మహానేర్చారు లేవయ్యా యీ దొంగిలిముక్కలు! కాసుచేయని వెధవలంతా ప్రజలు.

గోపి : ఆమాట నాతో అంటే అన్నారుకానీ పబ్లిగ్గా మాత్రం అనకండి.

గుప్త : ఏం? అస లందాకా వస్తే మేమంతా ఎవరం? ప్రజలం కామూ? కనుప్ప చేతకస్తుకొస్తు, చదువూసంధ్యా లేకుండా గొడ్డలమందల్లా నోర్లల్లా బ్రతుకుతూండే కులంలేనా ప్రజలు? మేం ప్రజలం కామూ?

గోపి : కాదు. మీరు ప్రజలు కారు. మీరు మనుష్యులు కారు. ఆ గొర్రెల మందల్ని దోపిడి చేసుకుంటూండే తోడేళ్ళు. ఆ గొడ్లతో బండచాకిరీ చేయించుకొని పొట్ట నింపుకొంటూన్న సోమరిపోతులు. వాళ్ళ అజ్ఞానం మీద వ్యాపారంచేస్తూన్న రాక్షసులు, మృగాలు, దొంగలు !

గుప్త : ఆఁ. (కర్ర విసిరాడు. గోపీకిబాగా దెబ్బతగిలింది)

శర్మ : ఆఁ – పదశర్మా – పద పోలీసు స్టేషన్ కు పద. (గుప్త ముందుగా వెళ్ళాడు.)

ఇల్లాలు : (ఇల్లాలు వచ్చింది. గోపి రక్తం తుడుచుకుంటు న్నాడు. చూచి కెవ్వుమని కేకేసింది.)

గోపి : వదినా ఏమిటది ?

ఇల్లాలు : నెత్తురు నెత్తురే! అయ్యోబాబూ ! ఎవరుకొట్టారు ?

గోపి : ఎవరూ కొట్టలేదు. ఏంలేదు ! గుప్తాగా రొచ్చారు. ఆయన చేతికర్ర తిప్పుతూంటే తగిలింది; అంతే.

ఇల్లాలు : జాననెకింట్లో మూరెడు కఱుఅని, యీ యింట్లోకి వచ్చి ఆయన కర్ర తిప్పటమే ? చూడు, పెద్ద గాయ మైందేమో – ఆస్పత్రికన్నా వెళ్లు.

గోపి : గుప్తాగారు తన బంగ్లా అనుకున్నారులే వదినా !

ఇల్లాలు : ఎందుకొచ్చింది ? డబ్బుంటేనే–యిచ్చేరాదూ ?

గోపి : ఇచ్చేవాణ్ణే కాని-ఏమిటో న్యాయం! తాను ఒప్పింది ఒక్కటీ చేయకుండా అద్దెమాత్రం దోచేస్తాడూ; నెల తప్పక ముందే ?

ఇల్లాలు : ఏమో బాబూ ! ఈ రోజు జన్నీ దెబ్బలు – తిట్లు – గోలగావుందీ. నాకేమో భయమేస్తోంది ఆయనెక్కడి కెళ్ళారో ఏమో !

గోపి : అలా బీచికి వెళ్లుంటాడులే వొదినా!

ఇల్లాలు : బీచికే! బాబూ! నువ్వన్నా కాస్త వెళ్లి చూచిరా. నా కెందుకో సముద్రం మాటంటే గుభేలు మంటుంది. మొన్న కూడా ఎవరో... వెళ్లుబాబూ – నాబాబువికదూ.

గోపి : ఇంట్లో నువ్వొక్క రైవూ వుండగలవా?

ఇల్లాలు : నాకే మొచ్చింది? రోజూ వుండటంలా?

గోపి : అదికాదు. ఈరోజూ నాకోసం పోలీసు లొ స్తేరావచ్చు.

ఇల్లాలు : పోలీసులే ! నీకోసమే ?

గోపి : నువ్వేం భయపడకు. ఇంట్లో లేనని చెప్పు. ఇల్లంతా తనిఖీ చేసుకుంటే చేసుకోనీ. వూరోక్క. ఇంతలో నేనూ వచ్చేస్తాను. సరేనా!

ఇల్లాలు : అలాగే – నువ్వెళ్ళిరా బాబు. (గోపీ వెళ్ళాడు)

ఇల్లాలు : (చాలా కంగారుపడి ఏంచెయ్యాలోతోచక కాళ్ళూ చేతులు వణకుతుండగా వాకిలితలుపులువేసింది. ఇటు వైపు తలుపులుకూడా వేసి, దేవుని పటంముందునిలబడి)

స్వామీ ! భగవంతుడా ! రక్షించు. (వాకిట తలుపుతట్టిన శబ్దం. సీత ఉలిక్కిపడి నఖశిఖపర్యంతం వణికిపోతూవుంది. మళ్ళీ తలుపు శబ్దం)

ఇల్లాలు : (ఇంకా భయంతో) పోలీస్-(అని కేక వేసింది) బయటనుంచి "సీతా-సీతా"అని కేక. తెప్పరిల్లి తలుపు తీయగా రంగనాథం వచ్చాడు) వచ్చారా ?

రంగ : పోలీస్ అని కేకేశావేం ? ఎందుకలా వణికిపో తున్నావ్ ? ఆ ముచ్చెమట లేమిటి ?

ఇల్లాలు : ఏం లేదులెండి

రంగ : వీ డెక్కడ ?

ఇల్లాలు : మీకోసం వెళ్ళాడు.

రంగ : ఇంతవరకు యిక్కడేవున్నాడా ?

ఇల్లాలు : ఇక్కడేవున్నాడే !

రంగ : మరి వూళ్ళో యీ పుకారేంటి ? ఎవరినోటవిన్నా వీడిమాటగానే వుందే !

ఇల్లాలు : ఏమని ?

రంగ : ఈ ఇల్లుగలాయన - గుప్తాను - వీడు కొట్టాడట పెద్ద గాయం తగిలిందట ఆయన్ను కారులో వేసుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్ళారట.

ఇల్లాలు : అయ్యో అన్యాయమా ! అయ్యో అన్యాయమా ! ఇదేంకాలమండీ ?

రంగ : ఏం ?

ఇల్లాలు : గుప్తాగార్ని మనవాడు కొట్టాడా ! వాళ్ళ నోళ్ళు పడి పోను తెలిసే అంటున్నారా ! అయ్యో కాకిముండా !

రంగ : ఏమిటీ నీ అఘాయిత్యం ?

ఇల్లాలు : మరేమిటండీ ? ఆయనే మనవాడితల చిల్లి పడేటట్టు కొట్టి ... పైగా యీ అఘాయిత్యమేమిటండీ ?

రంగ : గుప్త ఇక్కడికి వచ్చాడా ?

ఇల్లాలు : వచ్చాడు. పోనీ ఆ కూడావచ్చిన శర్మనడకూడ దటండీ ?

రంగ : శర్మా ! వాడు పైసాయిస్తే ఏగడ్డిఅయినా తింటాడు.

ఇల్లాలు : బ్రాహ్మణపుటక పుట్టాడుకదండీ...మళ్ళీ ! న్యాయం అన్యాయంలే ! దేవుడు లే ?

రంగ : దేవుడు! అదిగో దేవుడు ... సాక్ష్యం చెప్తాడేమో !
(దేవునిపటం చూపాడు)

ఇల్లాలు : అయితే ఇక మనగతి ఏం కావాలండి ? గోపీని పోలీసులు పట్టుకు పోతారా ? వాళ్ళన్నా న్యాయంచూడరా ? మీరన్నా వెళ్ళి చెప్పండి; పాపం. యింకా నుంచున్నారేంటి.

రంగ : ఎవరికెళ్ళి చెప్పమన్నావు. ?

ఇల్లాలు : ఆ పోలీసులకు.

రంగ : మనం ముందుగా వెళ్ళి చెప్పుకోవడం దేనికి ? రానీ. అందరం వెళ్తాం. నేనూ వెళ్తాను. జైలులో హాయిగా...

ఇదిగో తీసుకో (అని కొన్ని నోట్లు ఇచ్చాడు, కాని సీత జంకుతుంది ! తీసుకోటానికి) తీసుకో జంకుతావేం తీసుకోటానికి ? నేను పోయినా మీరన్నా హాయిగా ఉండండి ! సంతోషంగా బ్రతకండి ! పూర్తిగా తడిస్తే చలివుండదు తలనుమించిన శిక్షావుండదు. తీసుకో !

ఇల్లాలు : ఇదీ లంచండబ్బేనా ?

రంగ : అవును.

ఇల్లాలు : అక్కర్లేదు.

రంగ : ఏం ?

ఇల్లాలు : మావల్ల కాదు – నావల్ల మీరు (వెక్కి వెక్కి ఏడుస్తుంది.)

రంగ : ఏడవకు ! ఏడ్చిలాభంలేదు. సీతా ! సీతా !

ఇల్లాలు : ఆఁ !

రంగ : ఇటుచూడు. నా మాటవిను. ఇందులో ఎవరి తప్పూ లేదు. ఎవరి పాపమూ లేదు. తిండిలేనివాడు దొంగతనం చేస్తాడు. కడుపుమాడే ఆడది సాని అవుతుంది. నేనూ అంతే.

ఇల్లాలు : నన్ను చంపేయండి.

రంగ : చంపాను ఇన్ని రోజులూ చంపాను. నిన్నొక్క రోజన్నా సుఖపెట్టలేదు. ఇన్నాళ్లు చేసిన పాపం చాలు. కట్టుకున్న భార్యను, కన్నపిల్లల్ని కడుపుమాడ్చే కంటే మహాపాపం కాదులే...సీతా. లంచం తీసుకోవటం ఎవరికి పాపం ? ఏది పాపం ?

ఇల్లాలు : తెలిస్తే జైల్లో వేస్తారట!

రంగ : ఎవరు చెప్పారు?

ఇల్లాలు : గోపి.

రంగ : వేస్తే వేస్తారు జైల్లో. రేషన్ తెచ్చుకోవలసిన గొడవ లేదు. వేళకు తిండి లేదనే చింత లేదు. ఇక్కడికంటే అక్కడే నయం.

ఇల్లాలు : మీకొక్కరికీ—

రంగ : మిమ్మల్ని జైల్లో వేస్తే అక్కడే కాపురం పెట్టొచ్చు. జైలుగదులు యీ అద్దెకొంపలకన్నా బాగానే వుంటాయి.

ఇల్లాలు : నామాట వినండి. ఈపాపిష్టి సొమ్ము మనకక్కర్లేదు. ఇచ్చేయండి.

రంగ : పాపం! పిచ్చి సీతా! కోప్పడకు. పోలీసులు నిర్ణయించేదంతా న్యాయమనుకుంటున్నావా? [illegible]పోయింది. ఇక నాక్కావలసిందేముంది. ఎట్లాగో చెడ్డాను. బాగా చెడతాను. నా సంసారం సంతోషంగా బ్రతకడానికి చెడ్డాను. నాపిల్లలు జబ్బులతో చావకుండా వుండటానికి పాపం చేస్తాను! జైలుకుపోతాను! అవమానాలుభరిస్తాను! చస్తాను! నాక్కావలసింది డబ్బు — డబ్బు—డబ్బు—! (కూలబడ్డాడు) సీతా...ఆకలి తీర్చుకో — ఒక్కసారి. యిన్నేళ్ళకొక్కసారి! అట్లా [illegible] నిలబడకు. మళ్ళీ [illegible] [illegible] నా సీతా! పిల్లలకు కొత్తచొక్కాలు కొనుక్కు — సాయంత్రం సినిమాకు వెళ్దాం. ఏం!

(డాక్టరు గబగబా వచ్చాడు. సీత వెళ్ళలేక వెళ్ళింది)

డాక్టరు : రంగా ! రంగా !

రంగ : ఏం ?

డాక్టరు : చూచావా ? గోపీ ఏంచేశాడో ?

రంగ : ఏం చేశాడు ?

డాక్టరు : బాపూజీ పార్కుదగ్గర ఆహారసమస్యను గురించి యం. యల్. ఎ. ఎవరో మీటింగు పెడితే అక్కడికి వెళ్ళాడు.

రంగ : వెళ్ళి......?

డాక్టరు : వెళ్లినవాడు వూరుకున్నాడా ? ఆయన మాట్లాడి నంతసేపు వెనక అడ్డుదిడ్డపు ప్రశ్నలు వేశాడు.

రంగ : ఆఁ.

డాక్టరు : అంతటితో వూరోకక అమాంతంలేచి రౌడీవెధవ లాగు, ప్లాటుఫారంమీది కెళ్లి నానా కారుకూతలుకూశాడు.

రంగ: ఎవర్ని ?

డాక్టరు : ఎవర్ని ? యికెంవరున్నారు ? ప్రభుత్వాన్ని, మంత్రి వర్గాన్ని! "మినిస్టర్"అంటే సరిగ్గాస్పెల్లింగన్నా తెలియని యీ వెధవలంతా ప్లాటుఫారంయొక్కమంత్రులనువిమర్శించడం ! వీడి తాహాతేమిటి ! వీడి రాజకీయజ్ఞానంఏమిటి? వీడేనా విమర్శించవలసినవాడు ? ఏమిటంటా ఆ వెధవ వాగుడు ?

ఎస్. జి. ఒ.

రంగ : ఏం కూశాడు ?

డాక్టరు : ఒకటా. రెండా ! ఆకూతలకర్థంలా ? అందరూ అమాంతం మహారాజులై బంగళాల్లో వుండాలని కోరితే మంత్రులు కాదు బ్రహ్మదేవుడుమాత్రం ఏంజేస్తాడు! ఇదేం పరిపాల ననుకున్నాడా. పప్పుదప్పళమనుకున్నాడా ? ఆఁ— వూఁ—అంటే "స్వతంత్రభారతదేశంలో కూడ" అని ఏడ వడం. స్వాతంత్ర్యం వచ్చేస్తే ఆరోజే అందరికీ డబ్బుల సంచులు పంచిపెట్టామని చెప్పారా మనవాళ్లు ? ఏమి టంటా ఆ వెధవవాగుడంతా ? వీడికి తిండీగుడ్డా లేకపోతే మంత్రులా ? వీడి కొడుక్కి కాలేజీలో సీటు దొరక్కపోతే మంత్రులా ? ఏ వెధవలో బ్లాక్ మార్కెట్ చేస్తుంటే దానికీ మంత్రులే ? వెధవ వాగుడు !

రంగ : ఇంత మాట్లాడితే ఆయనేం అనలా?

డాక్టరు : ఆఁ ! వీడి మాటలు లక్ష్యపెట్టి జబాబుకూడా చెప్తాడు ! ఇలాంటి కుక్కలెన్నో మొరుగు తుంటాయి ! అందులో ఆయన గాంధీజీ ప్రియశిష్యుడు. అహింసా వాదవడంవల్ల వూరుకున్నాడు ! అదే నేనైతేనా (ఈమాట అంటూండగా ముసలాయన మెల్లగావచ్చి కూర్చున్నాడు)

రంగ : లాగి రెంటే లేకపోయావు వాణ్ని.

డాక్టరు : కాకుంటే వాళ్ళుమాత్రం ఏం జేస్తారా ! పాపం మొన్ననిచూస్తారు ! మొన్న ప్రొహిబిషన్ పెట్టారా ! బస్సులు నేషనలైజ్ చేశారా ! లేడీకండక్టర్సును పెట్టారా!

హైదరాబాద్ యుద్ధం ప్రకటించి జయించారా ? జమీందారీబిల్లును గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నారా ! బ్లాకు మార్కెట్టును నశింపచేసే బిల్లునుగురించి తికమకలు పడుతున్నారా ? కంట్రోళ్ళను తీసేశారా; మళ్లీ పెడుతున్నారా...ఎన్నని చేస్తారట్రా ? ఊపిరితిరక్క చస్తుంటే ? నిన్నూ నీ తమ్ముణ్ణీ కాస్సేపు కూర్చోబెడితేసరి ఆకుర్చీలో మహాచేసేవాళ్ళు. ఆ వచ్చేవాళ్లకు జబాబు చెప్పలేకచచ్చే వాళ్లు? వూరికే వాగితేసరా ?

రంగ : (నాన్నతో) విన్నారా ? మీ వాడి ప్రతాపం ?

మున : ఏమిటిరా ?

రంగ : ఆ గోపీగాడే ? కొంపకు అగ్గితెచ్చాడు. నా వుద్యోగానికే సీళ్ళుతెచ్చాడు. పదండి ! ఇకేం అందరూ పదండి. అందరం ఏకంగా ఏసముద్రమో చూచుకుందాం.

మున : ఏమిట్రా అది ! ఏమొచ్చిందిరా !

రంగ : మీ కుమార రత్నం దేశాన్నంతా వుద్ధరించాలని బయలుదేరాడు. నా కొంపకూల్చాడు.

మున : ఏంచేశాడ్రా ?

రంగ : ఏముంది ? మీటింగులో మంత్రులమీద ప్రభుత్వం మీదా నానా కారుకూతలు కూశాడట !

మున : అవునా !

శాస్త్రు : అవునండీ ?

ముస : అయ్యో! వాడికేమొచ్చిందిరా పాపబుద్ధి?

రంగ : ఇంట్లోతిని పడుండలేక—మదంపట్టి, పొగరెక్కి—! ఇంత కూస్తే వూరుకున్నాడురా? కాల్చి అవతలపారేలా?

డాక్టరు : కాల్చిపారేస్తే ఎంతో నయం కదూ!

ముస : ఇప్పుడు వీడెక్కడ్రా?

రంగ : ఇంకా యెక్కడ వుపన్యాసాలిస్తున్నాడో! (గోపీ వచ్చాడు. సీత యిటువైపునుంచి వచ్చింది) అయిందట్రా వుపన్యాసాలు? నన్నెందుకురా ఇట్టా చంపుకతింటావ్? ఈవుద్యోగమన్నా వుండటం నీ కిష్టంలేదురా? ముసలిముండాకొడుకులం బతకాలనివుందా? ఆ పిల్లలుబతకడం నీ కిష్టంలేదేం? చెప్పరా!

గోపి : ఏమిటన్నయ్యా?

ముస : ప్రభుత్వం – మంత్రివర్గం అవి ఎలాపోతేనీకెందుకురా? ప్రపంచాన్నంతా వుద్ధరించటానికి నువ్వు పుట్టావట్రా! నీ వాగుడు ఎంతదూరంపోతుందో ఆలోచించావా? ఈ సంసారంకోసం వాడన్ని విధాలా చివికిపోతూండటం చూస్తూకూడా యిదేంపనిరా గోపీ!

గోపి : నాన్నా! అన్నయ్యా! ఏంటిది? ఏంచేశాను?

రంగ : ఏంచేశానంటావట్రా యింకా? (దుఃఖం కోపం రెండూ వచ్చాయి. చెయ్యెత్తాడు. కాని, ఆవేశంతో చేతులుబాగుకాని) నాఖర్మ! నా గ్రహచారం. ("రంగనాథంగారూ" అన్న కేకతో పాటు పోలీసు సబ్ ఇన్స్పెక్టరు, కానిస్టేబుల్ వచ్చారు. డాక్టరు రంగనాథం గోపీ ముసలాయన ఒక్కసారే "పోలీస్" అన్నారు)

ఇల్లాలు : పోలీసే !

ఎస్. ఐ. : ఆ! పోలీస్–కనపట్టల్లా ? రంగనాథం నువ్వేనా?

రంగ : అవును.

ఎస్. ఐ. : మీా యిల్లు తనిఖీ చెయ్యాలి !

రంగ : మా యిల్లా?

ఎస్. ఐ. : ఆఁ. మీా యిల్లే ! ఏయ్ సోడా చెయ్యి. గోపీ నీ తమ్ముడేనా ?

గోపి : అవును.

ఎస్. ఐ. : నిన్ను కాదు అడగటం.

గోపి : నేనే ఆయన తమ్ముణ్ణి.

ఎస్. ఐ. : నువ్వేపార్టి.

గోపి : టీ పార్టీ.

రంగ : గోపీ——

ఎస్. ఐ. : ఊఁ, పరిహాసంగా వుందే !

గోపి : లేకుంటే మాకు పార్టీ లేమిటండీ ! ఇంట్లో రోగాలతో చాకిరీతో చస్తుంటే !అసలు దినంగడవటం కష్టంగావుంటే మాకు పార్టీ లేంటి ?

ఎస్. ఐ. : ఆ మాటలే చెప్తాయి నీ దేపార్టీ అయిందీ.

గోపి : అవును. వున్నది చెప్పుకోవడంకూడా పార్టీమాటలే – అటకమీాదవున్న కాగితాలు పోలీసు చూచి ఒక బొమ్మ తెచ్చి ఎస్. ఐ. కివ్వగా ఆయన దాన్ని పరికించి చూచి)

ఎస్. ఐ. ఈ బొమ్మ ఎవరిది ?

గోపీ : నాదే.

ఎస్. ఐ : ఎక్కడ కొన్నావ్ ?

గోపి : కొనలా. నేనేగీచా నా బొమ్మ.

ఎస్. ఐ. : ఏమిటా బొమ్మ ?

గోపి : మీకర్థం కానట్టుంలా ?

ఏస్. ఐ. : చెప్పవోయ్ ! నీ నోటిగుండా చెప్పించాలి.

గోపి : పల్లెపడుచు.

ఎస్. ఐ. : ఆవిడ నెత్తిమీదదేంటి ?

గోపి : గడ్డిమోపు.

ఎస్, ఐ. : ఆవిడ చేతిలో ఏమిటి ?

గోపి : కొడవలి.

ఎస్. ఐ. : ఆవిడ చేతిలో కొడవలి పెట్టడంలో నీఅభిప్రాయం?

గోపి : పల్లెపడుచు చేతిలో కొడవలుండక, టెన్నిసు రాకెట్టుంటుందాండీ ?

ఎస్. ఐ. : షటప్ !

రంగ – గోపీ !

ముస : గోపీ ఏమిట్రా ? ఆ కూతలు ఏమిట్రా ? సార్! ఏదో కుర్రాడు తెలియక కూశాడు. మన్నించండి. నన్ను చూచన్నా…

ఎస్. ఐ. : వాడు కుర్రవాడైతే యీ పిద్దమని ... చూడండి. ఏయ్ ! ఆ కోటిలా తీసుకో.

రంగ : (ముఖాన నెత్తురు చుక్కలేదు)

ఎస్. ఐ. : (పోలీసు కోటు తెచ్చి యస్. ఐ. కిచ్చాడు. కోటులో నోట్లు పైకితీసి) ఊఁ - ఈ నోట్లెక్కడివి ? నిన్నే అడగటం ! ఈ డబ్బెక్కడిది ?

రంగ : నాదే.

ఎస్. ఐ. : నీదే. ఎక్కడ నుంచొచ్చింది ?

డాక్టరు : ఏమిటండీ యిదీ !

ఎస్. ఐ. ; ఏముందీ ? లంచంసొమ్ము కరెప్షన్ ! చూడండి కలెక్టరుగారి సంతకం.

డాక్టరు : ఉంటే ?

ఎస్. ఐ. ఇది లంచంసొమ్ము. కరెప్షన్ పట్టుకోడానికి కిలాంటి నోట్లుకొన్ని పంపుతున్నారు. ఏమయ్యా ! ఇది లంచం సొమ్మేనా ? పలకవేం ?

రంగ : అవును.

ముస : లంచం ! నువ్వేనట్రా ? లంచం తీశావట్రా ?

రంగ : అవున్నాన్నా.

ముస : అయ్యో ! అయ్యో ! ఇదేంఖర్మరా ! ఇదేం పాడు కూడురా ? మనకెందుకురా ! మనవంశంలో లేదుగదర్రా! కొంపకు అగ్గిపెట్టుకున్నావుగదరా ! అయ్యయ్యో !

రంగ : నాన్నా! ఫ్రూర్ .—నాన్నా! ఏడ్చి ఏంలాభం! అయి పోయింది!

ముస : పెద్దవాణ్ణి – నా్తో ఒకమాటన్నా చెప్పకూడదట్రా ఇన్స్పెక్టరుగారూ! నామాటవినండి. నేనూ గవర్నమెంటు వుద్యోగం చేశాను. ముప్పైసంవత్సరాలు ప్రభుత్వానికి నా శక్తంతా ధారపోశాను. చివరకు రోగం మిగుల్చు కున్నాను. మూలపడ్డాను. నే నెన్నడూ యీ పాడుకూ డెరుగను. పసితనం. వాడు...వాడు...ఈ సంసారంకోసం చేశాడు. మన్నించండి...కనికరించండి.

ఎస్. ఐ. : ఏం లాభంలేదండీ ? ఇది కలెక్టరుగారి వుత్తర్వు. ఏమయ్యా! ఈ నేరా న్నొప్పుకుంటావా ?

రంగ : ఒప్పుకుంటా. లంచంతీశా. కక్కుర్తిపడ్డా. నిజమే. నా పెళ్ళాబిడ్డలు రెండుపూటలూ తింకకొని బ్రతికేదానికోసం యీపని చేశాను. పాపమని తెలిసేచేశాను; మీరే చూడండి—ఈ సంసారం ఈ బ్రతుకు. లక్షాధికార్ని కావా లని చేయలేదు. నా బిడ్డలకు పాలక్కూడా గతిలేకుంటే చేశాను. 80 రూపాయల జీతంతో బతకలేక చేశాను. 80 రూపాయలు ఇంటిఅద్దెకిచ్చి యింకెలా బతకమంటారు? ఆ పసికూనలు అలా రోగాలతో కుళ్ళిచస్తూంటే ఎలా చూస్తూ కూర్చోమంటారు? నా హృదయం ఓర్వలేక పోయింది. నా ఓర్పు సహించలేకపోయింది. వాళ్ళను కన్నాను. నాకన్నకడుపు ఫ్రూర్కోలేకపోయింది. ఏంచెయ్యను

టుంటారు ? మీరేంచేస్తారో చెయ్యండి; నేను సిద్ధంగానే వున్నాను.

ఎస్. ఐ.: లంచంతీయడం నేరమనీ శిక్షిస్తారనీ, తెలిసేచేశావా?

రంగ : అవును.

గోపి : నేరం ! పెద్దలూ, అధికారంకలవాళ్లు వేలకువేలు లంచంతీస్తే గప్‌చిప్; అది నేరంకాదు. అది బయటికే రాదు. వాకిట కాపలాకాచేవాడు కడుపుమాడి కాసుకు చేయిజాస్తే అది నేరం ! అది లంచం ! దానికీ శిక్ష !

ఎస్. ఐ. : ఏయ్ ! షటప్ !

రంగ : గోపీ ! నువ్వూరుకో— అది లాభంలేదు. తప్పుచేశాం. ఒప్పుకుంటాం, జైలుకు తీసుకుపోతారా పోనీ ! పోదాం ! అంతకన్నా చేసేదేమీలేదు ఎస్. ఐ. గారు! ఇక మీయిష్టం.

ఎస్. ఐ. : మిమ్మల్నిద్దర్నీ అరెస్టుజేశాం కదలండి.

ఇల్లాలు : ఇద్దర్నీ అరెస్టే ? అరెస్టే ?

రంగ : గోపీనికూడా ? గోపీని అరెస్టే !

డాక్టరు : గోపీ ఏంచేశాడండీ ? అతన్నెందుకు అరెస్టు ?

ఎస్. ఐ. : ఎందుకంటే...గుప్తగార్ని కొట్టినందుకు ! పబ్లిక్ మీటింగులో అరాచకాన్ని రెచ్చగొట్టే వుపన్యాసం యిచ్చినందుకు ! దేశశాంతి భద్రలు కాపాడ్డానికి అతన్ని అరెస్టు చేస్తున్నాం.

రంగ : సరే...పదండి.

ఇల్లాలు : మమ్మల్ని – ఆ పసికందుల్ని – నన్నుకూడా తీసుకెళ్ళండి. మీతో పాటు వుంటాం మీరెక్కడుంటే అక్కడే
(రంగనాధం కాళ్ళమీద పడింది.)

రంగ : సీతా ! వూరుకో. మిమ్మల్ని తీసుకెళ్ళడంనాచేతుల్లో వుందా. ప్రభుత్వం దయ తలిస్తేగా ?

ఇల్లాలు : అయితే (లేచి. యస్. ఐ. దగ్గరకెళ్ళి) కనికరించండి నన్ను చూచన్నా కనికరించండి. నావల్లనే ఆయన ఆ పాపంచేశారు. నన్ను పోషించడానికి. నా పిల్లల్ని పెంచటానికి ? ఆయన అలాంటివారు కారు. ఎన్నడూ అలా చెయ్యనూ చెయ్యలేదు. నామాట నమ్మండి. మీకా డబ్బంతా యిచ్చేస్తా! ఇదిగో...అంతా తీసుకోండి.ఇంకా కావలిస్తే నాపుస్తే ...అన్నీ...అన్నీ...కనికరించండి ?

ఎస్. ఐ. : ఇస్ ! వూరుకోవమ్మా ? ఏం లాభంలేదు. ఇది ప్రజాప్రభుత్వం స్వరాజ్యం వచ్చినతరువాత మనవాళ్ళు లంచగొండితనాన్ని అణచి వేస్తున్నారు.

ఇల్లాలు : మీకు హృదయంలేదూ : మీకు నాలాంటి అక్కచెల్లెళ్లు లేరూ ? మీకు బిడ్డలూ పాపలూ లేరూ ! ఆ పసికందుల్ని చూడండి ! మేమంతా యిక వస్తులువడి చావాల్సిందేనా ! ఇదేనా స్వరాజ్యం !

గోపి : అవును అదే స్వరాజ్యం. చాలకపోతే లంచంతీశాం. తిండికి లేకుంటే లంచం తీశాం. ఏదీ...మీ ప్రజాప్రభుత్వ పరిపాలకులను బ్రతకమనండి 80 రూపాయలతో తెలుస్తుంది.

ఇల్లాలు : మీరు మనుష్యులేనా ?

ఎస్. ఐ. : ఏయ్ ! (చెయ్యెత్తాడు)

: ఏయ్. కబడ్దార్! ఛీ! ఆడదానిమీదికి చెయ్యెత్తావ్!

ఎస్. ఐ. : కదలండి !

రంగ : శాస్త్రి ఆగండి. ఒక్కమాట. సీతా !

ఇల్లాలు : (ఏడుస్తూంది)

రంగ : ఏడవకు. మన బతుకు ఇంతే పాపాయి జాగ్రత్త! వాడికి జ్వరం తగ్గిపోతుందిలే. డాక్టరుగారూ...

డాక్టరు : రంగా !

రంగ : (డాక్టరు చేతులు పుచ్చుకొని ఏడుస్తూ) నా పిల్ల జాగ్రత్త! నేను జైలునుంచి వచ్చేటప్పటికి – వాళ్లుంటారో – లేదో!

డాక్టరు : రంగా–పూర్తిగా– నీ పిల్లలకు నా ప్రాణమిస్తాను.

మున : తీసుకెళ్ళండి! అందర్నీ జయిలులో వెయ్యండి. ఆ పిల్లల్ని గొంతు పిసికి చంపేసిపోండి. (పడిపోయాడు.)

ఇల్లాలు : (తిరిగిచూచి కెవ్వుమని కేక వేసింది)

(అంతే)